

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.




సంపుటి : 23 | సంచిక : 112 | ది.6-7-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోండి

- కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, రాజనాథ్ సింగ్, జె.పి నడ్డా లతో సీఎం చంద్రబాబు భేటీ







(ఇస్కా రాజేష్ బాబు)

**న్యూఢిల్లీ,జూలై 5 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వ దుష్పరిపాలన కారణంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. కేంద్ర ప్రభుత్వం తగిన చేయూత ఇవ్వాలన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీ అంశాలకు ప్రాధాన్యతనిస్తూ నిధుల కేటాయింపు చేయాలని ఆర్థికమంత్రిని చంద్రబాబు కోరారు. కేంద్ర ప్రభుత్వం చేయూతనిచ్చి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాలన్నారు. రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎన్డీయే ఎంపీలతో కలిసి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు సమావేశమయ్యారు. ఏపీ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ ఎంపీలు, చీఫ్ సెక్రటరీ నీరాబ్ కుమార్ ప్రసాద్,ఏపీ ఫైనాన్స్ సెక్రటరీ పీయూష్ కుమార్,కేంద్రమంత్రితో భేటీ అయ్యారు.ఢిల్లీలో రెండో రోజు పర్యటనలో భాగంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వరుస భేటీలతో బిజీగా ఉన్నారు. నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యంను చంద్రబాబు కలిశారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై వారితో చర్చించారు. మరో కేంద్రమంత్రి రామ్‌దాస్ అఠావలెతోనూ ఆయన భేటీ కానున్నారు. అనంతరం ఫిక్కీ ఛైర్మన్, ప్రతినిధులను కలవనున్నారు. భారత్‌లో జపాన్ రాయబారితో చర్చలు జరిపారు.

## స్మగ్లర్లను నడిపిస్తున్న వాళ్లను పట్టుకోలేకపోతే ఎలా?

- శేషాచలంలో కొట్టేసిన దుంగలను ఎక్కడెక్కడ దాచిపెట్టారో తక్షణమే గుర్తించాలి
- జిల్లాలు, రాష్ట్రాలు దాటిపోతోంది... నిఘా వ్యవస్థలు పటిష్టపరచండి
- అటవీ శాఖ అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం
- వై.ఎస్.ఆర్. కడప జిల్లా పోట్లదుర్తి జగనన్న కాలనీలో ఎర్ర చందనం డంప్, కేసు వివరాలు అందించిన అధికారులు



**విజయవాడ,జూలై 5 (వార్తాప్రభ) :** అత్యంత విలువైన ఎర్ర చందనాన్ని అడ్డగోలుగా నరికేసి జిల్లాలు, రాష్ట్రాలు దాటించి విదేశాలకు అక్రమంగా తరలించేస్తున్న క్రమంలో నిఘా వ్యవస్థను పటిష్టపరచాలని, అక్రమ రవాణా చేస్తున్నవారిని అరెస్టు చేయడంతోపాటు వాళ్ళ వెనక ఉన్న పెద్ద తలకాయలను అదుపులోకి తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఇటీవల వై.ఎస్.ఆర్. కడప జిల్లా పోట్లదుర్తి జగనన్న కాలనీలో ఎర్ర చందనం డంప్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను కడప జిల్లా అటవీ శాఖ అధికారులు శుక్రవారం ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదించారు. ఈ క్రమంలో దూదేకుల బాషా, మహ్మద్ రఫీ, అరవోల్ల రఫీ, చెల్లుబోయిన శివ సాయిలను పోలీసులు అరెస్టు చేశారనీ, ఈ కేసుతో లతీఫ్ బాషా, లాల్ బాషా, జాకీర్, ఫక్రుద్దీన్ లకు సంబంధం ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. జగనన్న కాలనీలో దాచి ఉంచిన డంప్ లో 158 ఎర్ర చందనం దుంగలు దొరికాయనీ, వీటి విలువ రూ.1.6 కోట్లు అని నివేదికలో పేర్కొన్నారు.

**ఎక్కడెక్కడ డంప్స్ ఉనాయి?..** వై.ఎస్.ఆర్. కడప జిల్లాకు సంబంధించిన కేసు వివరాలు తెలుకున్నాక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందిస్తూ "శేషాచలం అడవుల్లో భారీగా ఎర్ర చందనం వృక్షాలను నరికేశారు. ఆ దుంగలను ఎక్కడెక్కడ దాచారో తక్షణమే గుర్తించండి. ఎర్ర చందనం స్మగ్లర్ల నెట్వర్క్ ను నడిపిస్తున్న కింగ్ పిన్స్ ను పట్టుకోవాలి. రవాణా దశలోనో, దాచి ఉంచిన దగ్గరో పట్టుకోవడంతోపాటు %-% నరికివేత కూలీలు, రవాణాదారులను తెర వెనక ఉండి నడిపిస్తున్నవాళ్లను గుర్తించి అరెస్టు చేయాలి. అలాంటి కింగ్ పిన్స్ ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోకుండా కేసులు పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. గతంలో ఎర్ర చందనం స్మగ్లింగ్ కేసులో అరెస్టయి బెయిల్ మీద బయట తిరుగుతున్నవారి కార్యకలాపాలు, వాళ్ళకు ఎవరెవరితో లావాదేవీలు నడుస్తున్నాయి లాంటి అంశాలపై నిఘా ఉంచాలి. ఈ దిశగా అటవీ, పోలీసు శాఖలు సమన్వయంతో పని చేయాలి" అన్నారు.

**ఎన్ని కేసుల్లో శిక్షలుపడ్డాయి?..** ఎర్ర చందనం అక్రమ రవాణాకు సంబంధించి ఇప్పటి వరకూ నమోదైన కేసుల వివరాలపై చర్చించారు. నమోదైన వాటిలో ఎన్ని కేసుల్లో శిక్షలుపడ్డాయో, ఎన్ని కేసులు వీగిపోయాయో వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. కేసులు వీగిపోతే అందుకుగల కారణాలను పేర్కొనాలని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు, నేపాల్ దేశంలో పట్టుబడ్డ కేసుల్లో అక్కడ ఉండిపోయిన ఎర్ర చందనం దుంగలను తిరిగి తెచ్చుకోవడంపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.

## పర్యాటక రంగం అభివృద్ధితోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి

- తెలంగాణలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం
- మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ



**హైదరాబాద్/ఎల్బీనగర్ ,జూలై 5 (వార్తాప్రభ) :** పులులు, శైవ క్షేత్రాలు, జలపాతాలకు నిలయమైన నల్లమల అటవీ ప్రాంతాన్ని దేశ, విదేశాల పర్యాటకులను రప్పించే దిశగా నల్లమల్లలో ఎకో టూరిజం హబ్ గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో టూరిజాన్ని అభివృద్ధి చేసి రాష్ట్ర ఆర్థిక వనరులను పెంపొందించనున్నట్లు మంత్రులు దామోదర రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్లలో పర్యాటకరంగం అభివృద్ధికై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని రంగాపూర్ గ్రామంలోని ఉమామహేశ్వర దేవస్థానాన్ని, నిరంజన్ షావలి దర్గాను సందర్శించి దర్శించుకున్నారు. అనంతరం అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ గ్రామ శివారు చింతల చెరువు వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు 75 వన మహోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలసి 350 మొక్కలు నాటారు. తదనంతరం నల్లమల్ల అటవీ ప్రాంతంలోని బౌరాపూర్ పెంట వరకు జంగల్ సఫారీ వాహనంలో మంత్రులు ఎమ్మెల్యేల అధ్యయన బృందం పర్యటించి, నల్లమల అటవీ ప్రాంతంలో పలు పర్యాటక ప్రదేశాలను పరిశీలించారు. ఫరహాబాద్ వ్యూ పాయింట్ ను బృందం సభ్యులు సందర్శించారు. అక్కడే పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నల్లమల్ల అటవీ ప్రాంతంలో అందమైన ,అత్యంత రమణీయమైన పర్యాటక వనరులు ఉన్నాయని, దేశ విదేశాల పర్యాటకులను నల్లమల్ల ప్రాంతంలో సందర్శించే విధంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి నల్లమల్ల ప్రాంతం ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిసే విధంగా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చెందేలా ప్రతి జిల్లాలో ప్రతి నెలలో సందర్శించి పర్యాటక రంగం కేంద్ర బిందువుగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ కర్తవ్యమని మంత్రి చెప్పారు. టూరిజం అభివృద్ధితోపాటు తెలంగాణ నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే దిశగా రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

## రెడ్ బుక్ సంచలనం - లిస్టులో ఉన్న వైసీపీ నేతలు

- లోకేష్ రెడ్‌బుక్‌లో మాజీ సీఎం జగన్ నుంచి పెద్దిరెడ్డి, రోజా, నాని, వంశీలు కూడా
- మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలే కాదు... పోలీసు ఉన్నతాధికారులూ
- టీడీపీ కార్యకర్తలను హెరాస్ చేసిన అధికారులు కూడా టార్గెట్

(అమరావతి ,జూలై 5 (వార్తాప్రభ))

రెడ్ బుక్- ప్రస్తుతం ఈ మాట వైసీపీ నాయకుల నోటి నుంచి పదే పదే వస్తోంది. ఈ రెడ్ బుక్‌లో ఉన్న పేర్ల వారీగా.. వారిని టార్గెట్ చేయడం.. వారి అక్రమాలు వెలుగులోకి తెస్తున్నామని అధికార పక్షం టీడీపీ చెబుతుండడం వంటివి ఆసక్తిగా మారాయి. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ గతంలో పాదయాత్ర చేసిన పుడు.. ప్రస్తావించిన రెడ్ బుక్‌లో ముందుగా అధికారుల పేర్లే ఉన్నాయని చెప్పారు. అయితే.. ఇప్పుడు మాత్రం వైసీపీ నాయకుల పేర్లే ఉన్నాయని స్పష్టంగా తెలుస్తోంది. ప్రస్తుతం తెరమీదికివచ్చిన పేర్లు చూస్తే.. వీరిపై చర్యలు తప్పవన్నట్టుగానే పరిస్థితి ఉంది.



**ఎవరెవరు? ఎందుకు టార్గెట్?**

**1) వైఎస్. జగన్:** గతంలో టీడీపీ ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకోవడంతోపాటు..వారు చంద్రబాబు కుటుం బాన్ని, ముఖ్యంగా నారా భువనేశ్వరిపై తీవ్ర వ్యాఖ్యలు చేసినా.. చూసీ చూడనట్టే వ్యవహరించారు. చంద్ర బాబు కుటుంబాన్ని ఘోరంగా అవమానించారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేసినప్పుడు.. ఖచ్చితంగా దానిని అడ్డుకునే ప్రయత్నం చేశారు.

**2) ఆర్కే రోజా:** మాజీ మంత్రి రోజా.. రెండు రకాలుగా టార్గెట్ అవుతున్నారు. ఒకటి.. చంద్రబాబు, నారా లోకేష్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడంతోపాటు.. పార్టీపరంగా తీవ్ర విమర్శలు గుప్పించడం. రెండోది నియోజకవర్గం నగరిలో తీవ్ర స్థాయిలో టీడీపీ కార్యకర్తలపై ఒత్తిళ్లు తీసుకురావడం.. పార్టీని లేకుండా చేయాలన్న ప్రయత్నం.. వంటివి టార్గెట్ చేస్తున్నాయి.

**3) అంబటి రాంబాబు:** సత్తెనపల్లిలో టీడీపీ నాయకులపై కేసులు పెట్టించడంతోపాటు.. వారి ఆస్తులను కూడా.. కూల్చేయాలన్న ప్రయత్నం చేశారు. అలాగే.. చంద్రబాబు, నారా లోకేష్‌ను కూడా ఆయన టార్గెట్ చేశారు. దీంతో అంబటి రాంబాబు టార్గెట్ అయ్యారు. ఒక్క టీడీపీనేకాదు.. జనసేన కూడా ఈయనను టార్గెట్ చేసింది.

**4) అనిల్ కుమార్ యాదవ్:** మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ కూడా.. టీడీపీ నేతలను లక్ష్యంగా చేసుకుని విమర్శించడం.. అసెంబ్లీలో బెదిరింపులు.. నెల్లూరులో కొందరు టీడీపీ నేతలను బెదిరింపులు. వంటివి ఆయనను టార్గెట్ చేసేందుకు కారణంగా మారాయి.

**5) ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి:** టీడీపీతోపాటు.. జనసేన కూడా టార్గెట్ చేసుకున్న నాయకుడు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సవాళ్లు రువ్వడం..అక్రమాలకు ఊతమిచ్చేలా వ్యవహరించడం.. పవన్‌కే నేరుగా టార్గెట్ పెట్టడం.. ఓడిస్తామని శపథాలు చేయడం వంటివి.. ద్వారంపూడిని టార్గెట్ చేశాయి.

**6) బొత్స సత్యనారాయణ:** మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను టార్గెట్ చేయడం వెనుక వ్యక్తిగత కారణాలకంటే.. రాజకీయ కారణాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. బొత్స కారణంగా.. విజయనగరంలో టీడీపీ ఎదుగుదల లేదనేది వాస్తవం. ఇప్పుడంటే.. ఓ సునామీలో కొట్టుకొచ్చినా.. భవిష్యత్తులోనూ బొత్స టార్గెట్ అవుతారు. సో.. అందుకే.. రాజకీయంగా విజయనగరంలో దూకుడు చూపించాలంటే.. బొత్సపై పైచేయి సాధించాల్సి ఉంటుంది. అందుకే ఆయన టార్గెట్ అయ్యారు.

**7) కాకాణి గోవర్ధన్ రెడ్డి:** నెల్లూరు జిల్లా సర్వేపల్లికి చెందిన మాజీ మంత్రి కాకాణి టార్గెట్ పెద్దగా ఏమీ లేదు. అయితే.. టీడీపీ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాత్రం వ్యక్తిగతంగా ఆయనను టార్గెట్ చేసుకున్నారు. ఇది.. రాజకీయాల్లో సహజం. సో.. ఇది తప్ప.. కాకాణి విషయంలో పెద్దగా టీడీపీ టార్గెట్ చేయాల్సిన అవసరం లేదు.

**8) పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి:** పుంగనూరు ఎమ్మెల్యే అయినప్పటికీ.. రాష్ట్ర వ్యాప్తంగా చక్రం తిప్పిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి... టీడీపీ ప్రభుత్వానికి పెద్ద టార్గెట్ అవుతున్నారు. కుప్పంలో చంద్రబాబును ఓడిస్తానని చెప్పడం.. పుంగనూరులో టీడీపీని అణిచేయాలని ప్రయత్నించడం.. పోలీసు యంత్రాంగాన్ని తన చెప్పు చేతల్లో పెట్టుకుని టీడీపీ నాయకులపై కేసులు మోపడం వంటివి టీడీపీ ఆయనను టార్గెట్ చేసుకునేం దుకు అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలోనే తాజాగా భద్రతను తగ్గించింది.

**9) వైవి. సుబ్బారెడ్డి:** వైసీపీ రాజ్యసభ సభ్యుడు సుబ్బారెడ్డి.. ఉత్తరాంధ్రలో టీడీపీని పక్కన పెట్టేందుకు ప్రయత్నించారు. పార్టీ పరంగా ఆయన అనేక మంది నాయకులపై పరోక్షంగా కేసులు పెట్టించారు. వ్యక్తి గతంగా టీడీపీ నాయకులను ఏమీ అనలేకపోయినా.. రాజకీయంగా మాత్రం వైవీ టార్గెట్ అవుతారనడంలో సందేహం లేదు.

**10) సజ్జల రామకృష్ణారెడ్డి:** టీడీపీ టార్గెట్‌లో అప్పటి సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారు. చంద్ర బాబుపై స్కిల్ డెవలప్‌మెంట్ కేసు కానీ.. నారా లోకేష్‌పై ఫైబర్ గ్రిడ్ కేసు కానీ.. అదేవిధంగా అచ్చెన్నా యుడిపై ఈఎస్ ఐ కేసు పెట్టించడంలోనూ.. సజ్జల పాత్ర కూడా ఉందని టీడీపీ నమ్ముతోంది. అదేవిధం గా టీడీపీని దెబ్బకొట్టేలా పక్కా ప్లాన్‌తో ఈయన కూడా వ్యవహరించారని.. టీడీపీ భావిస్తోంది. అందుకే.. ఈయనను టార్గెట్ చేసుకునే అవకాశం ఉంది.

**11) విజయ సాయిరెడ్డి:** వైసీపీ రాజ్యసభ సభ్యుడు.. విజయసాయిరెడ్డి కూడా.. టీడీపీ టార్గెట్‌లో ఉన్న నా యకుడే కావడం గమనార్హం. విజయసాయిరెడ్డి టీడీపీ నేతలను వైసీపీవైపు తీసుకురావడంలో సక్సెస్ అ య్యారు. అదేసమయంలో చంద్రబాబు, నారా లోకేష్‌పై తీవ్రస్థాయి విమర్శలు గుప్పించడంలోనూ సాయిరెడ్డి ముందున్నారు. అందుకే ఈయనను రాజకీయంగా టార్గెట్ చేసే అవకాశం ఉంది.


**12) మార్గాని భరత్‌రామ్:** రాజమండ్రి మాజీ ఎంపీ.. భరత్.. రాజకీయంగా టీడీపీని ఇరకాటంలో పెట్టారు. రాజమండ్రిలో అప్పటి ఎమ్మెల్యే భవానీ ఏ పనిచేయాలన్నా.. అడ్డుకున్నారు. అంతేకాదు.. అంతా తన పేరుతోనే జరగాలని.. ప్రతి పనికీ అడ్డుపడ్డారు. ఇక, నియోజకవర్గంలోఆధిపత్య పోరు విషయంలోనూ భరత్ ముందున్నారు. మొత్తంగా.. రాజకీయ పరంగా చూసుకుంటే.. టీడీపీని ఆయన టార్గెట్ చేశారు. రాజధాని రైతుల పాదయాత్రను అడ్డుకున్నారు. చంద్రబాబు జైల్లో ఉంటే.. వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నారా లోకేష్ పాదయాత్రను కూడా అడ్డుకునే ప్రయత్నం చేశారు. మొత్తంగా చూస్తే.. మార్గాని భరత్ భారీగానే టార్గెట్ అవుతున్నారు.

**13) జోగి రమేష్:** మాజీ మంత్రి జోగి రమేష్.. మరింతగా టీడీపీ టార్గెట్ అయ్యారు.

## ఎక్కడ చూసినా ఇదే చర్చ!

### ఒక్కసారిగా భూముల ధరలకు రెక్కలు

- ఇంటి నిర్మాణానికి 3.52 ఎకరాలు కొనుగోలు చేసిన డిప్యూటీ సీఎం, జనసేనాని పవన్‌కళ్యాణ్
- మరో 16 ఎకరాలు కొనేందుకు సన్నాహాలు
- సమీప ప్రాంతాల్లో భూములు కొనుగోలు చేసేందుకు జోరుగా ప్రయత్నాలు
- అక్కడ ఉన్న లేఅవుట్లలో స్థలాలకు అడ్వాన్సులు





> **ఆ ప్రాంతం ఒక్కసారిగా చర్చల్లోకి వచ్చింది. అక్కడ ఉన్న భూములు కొనుగోలు చేసేందుకు జోరుగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. భూ ముల ధరలకు రెక్కలు వచ్చాయి. నిన్న,మొన్నటివరకూ ఎవరైనా వచ్చి కొనుగోలు చేస్తే చాలు అనుకున్న వారే రాత్రికి రాత్రి మనస్సు మార్చేసుకున్నారు. మేము చెప్పిన ధర ఇస్తేనే అమ్ము తామంటున్నా రు. ఇదంతా పవన్‌కల్యాణ్ తన సొంతిల్లు, కార్యాలయం నిర్మాణం కో సం భూములు కొన్న ఫలితం. ఒక్కసారి రియల్ జోరు ప్రారంభ మైంది. ఒక స్థలమైనా కొనే ప్రయత్నాల్లో జనసైనికులు ఉన్నారు.**

**పిఠాపురం, జూలై 5 (వార్తాప్రభ) :** పిఠాపురం నియోజకవర్గంలోని ఏదొక ప్రాం తంలో స్థలం కొని ఇల్లు కట్టుకుని ఇక్కడే ఉంటా అని ఎన్నికల ముం దు చెప్పిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తన సొంత ఇల్లు, కార్యాలయం నిర్మాణంకోసం పిఠాపురం పట్టణ శివారు ఇల్లింద్రాడ సమీపం లో గొల్లప్రోలు వైపు వెళ్లే 216వ జాతీయ రహదారిలో పుంతరోడ్డును చేర్చి 3.52 ఎకరాలను కొనుగోలు చేశారు. ఇందుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను బుధవారమే పూర్తి చేసి ఆ విషయాన్నే పిఠాపురం లో జరిగిన వారాహి సభలో ప్రకటించా రు. అక్కడే ఇల్లు కట్టుకుంటానని, రెండెకరాల్లో కార్యాలయం నిర్మాణం చేపడతామని ప్రకటించారు. అంతే ఈ సమాచారం పిఠాపురం నియోజకవర్గంతోపాటు ఉభయగోదావరి జిల్లాలు, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వైరల్‌గా మారింది. పవన్ పిఠాపురంలోనే ఇల్లు కట్టుకుంటున్నారనే సమాచారం సోషల్ మీడియాలోనూ ట్రెండింగ్‌గా మారింది.

**మరో 16 ఎకరాలకు..** 3.52ఎకరాల్లో ఇల్లు, కార్యాలయం నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్న జనసేనానికి ఇక్కడే మరో 16ఎకరాల వరకూ భూమిని కొనుగోలు చేయనున్నారనే సమాచారం ఆసక్తికరంగా మారింది. ఇప్ప టికే ఈ విషయంపై రైతులతో మాట్లాడి మౌఖిక ఒప్పందాలు జరిగినట్లు సమాచారం. పవన్‌కల్యాణ్ సొంతంగా ఈ భూములు కొంటున్నారా లేక కుటుంబసభ్యులు, స్నేహితులా అనేది ఇంకా బయటకు రాలేదు. పవన్ ఎన్నికల ప్రచార సమయంలో దేశ, విదేశాల్లో స్థిరపడిన తన సన్నిహితులు, అభిమానులు ఇక్కడ సాఫ్ట్‌వేర్ లేదా పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తానని ప్రకటించారు. అప్పట్లో సాఫ్ట్‌వేర్ రంగంలో పలువురు ఎన్ఆర్ఐలు ఇక్కడ ప్రచారం కూడా నిర్వహించారు. ఈ నేపథ్యంలో సాఫ్ట్‌వేర్ కంపెనీల ఏర్పాటుకు ఇక్కడ ఏమైనా భూములు తీసుకుంటున్నారా అనే చర్చ జోరుగా సాగుతోంది.

**భూములు కొనేందుకు..** పవన్ భూములు కొన్న ప్రాంతంలోనే పొలాలు కొనేందుకు పలువు రు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. జనసేనలో క్రియాశీలకంగా ఉన్న నేతలతో పాటు పవన్ అభిమానులు, జనసైనికులు కనీసం అరెకరం నుంచి ఐదెకరాల వరకూ కొనుగోలు చేయాలని భావిస్తూ మధ్యవర్తులను సం ప్రదిస్తున్నారు. పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాలకు చెందిన పలువురు మధ్యవర్తులు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు భూముల వేటలో బిజీగా ఉ న్నారు. ఈ ప్రాంతం తరచూ ఏలేరు వరదల కారణంగా ముంపునకు గురవుతోంది. ఇక్కడ భూములు కొనేందుకు ఎవరూ పెద్దగా ఆసక్తి చూపరు. పవన్ భూములు కొన్న తర్వాత పరిస్థితి మారిపోయింది. ముంపు సమస్యకు పవన్ పరిష్కారం చూపుతారని పలువురు భావిస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా బుధవారం రాత్రి, గురువారం కలిపి 15మంది తనను అక్కడ భూములు కొనేందుకు కావాలని అడిగారని క్రయ,విక్రయాల్లో మధ్యవర్తిగా ఉండే ఒకవ్యక్తి తెలిపారు.

**ధరలు పైపైకి..** పవన్ భూములు కొన్న విషయం పైకి పొక్కడంతో ఆ ప్రాంతంలో భూముల ధరలు పెరిగిపోయాయి. రోడ్డు పక్కనే ఉన్న భూమి రూ.2కోట్ల వరకూ ఉంది. లోపల ఉన్న భూములు రూ.50లక్షల నుంచి రూ.కోటి వరకూ ఉన్నాయి. ఇప్పటివరకూ ఆ ధరలు కొనేందుకు ఎవరూ ముందుకు రాలేదు.

## వార్తాప్రభ - పంచాంగం

**శనివారము 6-7-2024**

1946 క్రోధి
శ్రీ క్రోధి నామ సంవత్సరం
ఉత్తరాయణం
ఆషాఢ మాసం
శుక్ల పక్షము, గ్రీష్మ ఋతువు


**శనివారము, జూలై 6, 2024**

- రాహుకాలం - 09:04 నుండి 10:43 వరకు
- యమగండం - 13:59 నుండి 15:38 వరకు
- అమృత ఘడియలు - 02:20, జూలై 07 నుండి 03:58, జూలై 07 వరకు
- దుర్ముహూర్తం - 05:39 నుండి 07:23 వరకు
- తిథి - పాడ్యమి 04:27 వరకు
- నక్షత్రం - పునర్వసు 04:47 వరకు



వార్తాప్రభ తెలుగు దినపత్రిక
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
- అమ్మకం
- అద్దెకు
- కంప్యూటర్
- ఫర్నీచర్స్
- స్థలం
- ఆటోమొబైల్స్
- కావలెను
- సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. మీరు వాహన సంబంధిత సమస్యలను ఎదుర్కోవచ్చు. మీరు మీ పిల్లల భవిష్యత్తుకు సంబంధించి కొన్ని శుభవార్తలను వింటారు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు జీవితంలో ఏదైనా సంబంధానికి సంబంధించి ఏదైనా వివాదం ఉంటే అది ఈరోజుతో ముగుస్తున్నట్లు అనిపిస్తోంది. చర మరియు స్థిరాస్తికి సంబంధించి ఏదైనా వివాదం ఉంటే అది ఈరోజే పరిష్కరించబడుతుంది.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కొందరు పాత స్నేహితులను కలవొచ్చు. దీని వల్ల మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. చిన్న సభ్యులు లేదా పిల్లలు కొన్ని సమస్యలను ఎదుర్కోవచ్చు. అందువల్ల వారి ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు ఈరోజు ముఖ్యమైన వ్యక్తులను కలుసుకోవచ్చు. వారి ప్రభావంతో మీ వ్యాపారం ఊపందుకుంటుంది. మరోవైపు ఆర్థిక పరంగా ప్రతికూల ఫలితాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఆర్థిక లావాదేవీల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే మీకు ఇతరులతో అభిప్రాయ భేదాలు రావొచ్చు. ఇది మీకు ఇబ్బంది కలిగించొచ్చు. ఈరోజు మీరు చేసే పనికి ప్రతికూల ఫలితం ఎదురవుతుంది.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి జ్యేష్ఠ అమావాస్య వేళ ఎంత కష్టపడితే, అంత మంచి లాభాలొచ్చే అవకాశం ఉంది. ఈరోజు మీ పని ప్రాంతం కోసం కొంత దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. మానసిక సమస్యల వల్ల టెన్షన్ ఉంటుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులకు ఈరోజు శుభప్రదంగా ఉంటుంది. వ్యాపారులకు మంచి ఫలితాలొస్తాయి. మీకు మంచి లాభాలొచ్చే అవకాశాలుంటాయి. ఈరోజు మీ పనులన్నీ సకాలంలో పూర్తవుతాయి.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కొన్ని శుభకార్యాలు నిర్వహించే అవకాశం ఉంది. మీ ఇంటికి అతిథులు వచ్చే అవకాశం ఉంది. మీరు మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి. ఈరోజు మీరు ఆశించిన పనులు చేస్తారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు మతపరమైన కార్యకలాపాలపై ఆసక్తి పెరుగుతుంది. ఈరోజు కొందరు గొప్ప వ్యక్తులను కలిసే అవకాశం ఉంది. ఈరోజు మీకు చాలా రంగాల్లో పురోగతి లభిస్తుంది. మీకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు మానసిక గందరగోళం వల్ల తలనొప్పి వచ్చే అవకాశం ఉంది. మీ పిల్లల వైపు నుంచి కొన్ని ఆందోళనలు రావొచ్చు. ఈరోజు మీరు పొరుగువారి వల్ల కొన్ని సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు శుభ ఫలితాలొస్తాయి. అనవసర సందేహాలు, వాదోపవాదాల వల్ల మీ డబ్బు, సమయం రెండూ నష్టపోవచ్చు. దాని కారణంగా మీరు కొంత ఆందోళన చెందుతారు. ఈరోజు మీరు లాభదాయకమైన అవకాశాలను కూడా పొందుతారు.


**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో విద్యార్థులు మరింత కష్టపడాలి. అప్పుడే మీకు విజయావకాశాలు ఉంటాయి. వ్యాపారులకు పనిభారం పెరగొచ్చు. ఈరోజు మీరు నిర్మాణ పనుల అవసరాన్ని అనుభవిస్తారు. రెండు వైపుల నుండి సహకారం కనిపిస్తుంది.


CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

సాయి
కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి & రీహెబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com

రసాయనాలతో పండించిన ఆహారం ప్రమాదం, మరి రసాయనాలతో తయారు చేసిన మందులు ప్రమాదం కాదా? సేంద్రీయ ఆహారం, హోమియో వైద్య చికిత్స మాత్రమే మీకు సురక్షితం.
Dr. SULOCHANA EMERGENCY HOMOEO HOSPITAL'S
కర్నూలు - నందాల - ఆళ్లగడ్డ అపాయింట్ కొరకు
79013 - 38981
అన్ని రకాల ఎమర్జన్సీ కేసులు, దీర్ఘ కాలిక జబ్బులు చూడబడును.


ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టి, వార్నిష్, పెయింట్, అల్యుమినియం పెయింట్స్, కెపెఎఫ్ గ్రే ఎన్‌సీ తిన్నర్, బీరువా ఫర్నిచర్‌కు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.


ప్రొ॥జి.రాంబాబు సెల్ 9912286666 9010033294
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
LIC
వసంత పంచమి శుభాకాంక్షలు
ఇల్లు, స్థలాలు, పొలాలు అమ్మదలచిన, కొనదలచిన వారు సంప్రదించండి
మీ జీవిత భద్రత కోసం లైఫ్/హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRORS cere Kajaria, MYK LATICRETE ADHESIVES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G., M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్ విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్ధములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు
VIJAYA




### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ


### CHANGE NAME

ABDUL AZIS SHAIK ABDULLA (old name) presently residing at D.NO 2-354, Desaipeta, machili-patnam krishna district, A.P my name has been changed to ABDUL AZIZ ( new name ) s/o SHAIK ABDULLA. here after my name is known as ABDUL AZIZ.

## ఎన్ వి కె రోడ్డు కు ఎప్పుడు మోక్షం కలిగేను ప్రశ్నిస్తున్న ప్రజలు




**పెడన,జూలై 5 (వార్తాప్రభ) :** నడుపూరు ఉరివి కొత్తపల్లి రోడ్డు దారుణంగా తయారైంది. నేలకొండ పల్లి నుంచి ఉరివి వరకు వాహనాలు వెళ్లడం అంటే నరకంలో నుంచి వెళ్లినట్టే అనిపిస్తుంది. దీనికి తోడు వర్షాకాలం కావడంతో వర్షాకాలం కావడంతో నల్లరాగడి మట్టి చేరింది రోడ్డుమీదకు. ఇక వాహనాలు కాదు కదా కనీసం మనుషులు నడవడానికి కూడా వీలు లేని పరిస్థితి ఏర్పడింది. ఈ రోడ్డు విస్తరణకు నాలుగు సంవత్సరాల క్రితం దాదాపు 60 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి. ప్యాకేజీలో ఆర్ అండ్ బి శాఖ దీనికి టెండర్లు పిలిచింది. అయితే వివిధ కారణాల చేత ఈ రోడ్డు నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదు. ప్రభుత్వం మారింది. పూర్తి స్థాయిలో విస్తరణ పనులు చేపట్టలేని పరిస్థితిలో ఉన్న ప్రభుత్వం తాత్కాలికంగా మరమ్మతులు చేసేందుకు ఆర్ అండ్ బి శాఖ అధికారుల నుంచి కోటి రూపాయలకు ప్రతిపాదనలు తీసుకుంది. ఆ నిధులు ఎప్పుడు రిలీజ్ అవుతాయో పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది. అప్పటివరకు ఈ రోడ్డు గుండా ప్రయాణించే వారికి ప్రత్యక్ష నరకం తప్పదు. గత ప్రభుత్వ నిర్వాకం వల్లే ఈ రోడ్డుకు ఈ దుస్థితి ఏర్పడిందని మండల తెలుగు యువత అధ్యక్షుడు కట్టా సతీష్ ఆరోపించారు. మరమ్మతులకు నిధులు మంజూరుకు శాసనసభ్యుడు కృష్ణ ప్రసాద్ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.

## క్రీడా రంగానికి సానా సతీష్ ఫౌండేషన్ సహకారం అభినందనీయం



**కాకినాడ,జూలై 5 (వార్తాప్రభ) :** సానా సతీష్ బాబు ఫౌండేషన్ క్రీడారంగాన్ని అభివృద్ధి పరచడానికి ముందుకు రావడం అభినందియమని కాకినాడ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు,సానా సతీష్ బాబు ఫౌండేషన్ సభ్యులు మంగా వెంకట శివరామకృష్ణ అన్నారు. కాకినాడ శాంతినగర్ లో గల సానా సతీష్ బాబు ఫౌండేషన్ కార్యాలయంలో వేళంగి గ్రామానికి చెందిన క్రీడాకారులకు క్రీడా సామాగ్రి పంపిన జరిగింది. ఈ సందర్భంగా సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ పాల్గొని మాట్లాడారు.వేళంగి గ్రామంలోని క్రీడా మైదానంలో కనీస వసతులు లేవని గ్రామస్తులు ఫౌండేషన్కు తెలియజెప్పడంతో హరీష్ వెంటనే స్పందించి క్రీడా మైదానం పరిశీలించారు.వెంటనే ఈ విషయాన్ని సానా సతీష్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే క్రీడా మైదానం అభివృద్ధిపరిచేందుకు ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడాకారులు పోతుల వేణు, పెద్దిరెడ్డి చంద్రశేఖర్, కాజులూరు శివకృష్ణ,శాఖ శ్రీనివాసులు పాల్గొన్నారు..

## పెన్షనర్ భవన్లో మనం-మనకోసం..



**కాకినాడ,జూలై 5 (వార్తాప్రభ) :** ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.పద్మనాభం ఆధ్వర్యంలో శుక్రవారం మనం -మనకోసం నెలవారీ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా కుటుంబ పెన్షన్ దారులు బి. చందన్ కుమార్, కె.శారద లకు ధ్రువపత్రాలు అందించారు.ఇనోదయా ఆసుపత్రి వైద్యులు డా.నితిన్ సింగ్ మోకాళ్ల నొప్పులు పై అవగాహన కల్పించారు. ఈహెచ్ఐ స్కీములో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి నూకరాజు, బీవీ రమణ, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు



**కాకినాడ,జూలై 5 (వార్తాప్రభ) :** జగన్నాధపురం ఎమ్.ఎస్.ఎన్ చారిటిస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం నాడు శ్రీ కిరణ్ కంటి ఆసు పత్రి ఆధ్వర్యంలో బాల నేత్ర బంధు కార్యక్రమం లో భాగంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 310 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిం చడం జరిగింది. అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. డా.ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.ఎస్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది డి.నాగేశ్వరరావు,ప్రవీణ, పి.సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది కేసరి శ్రీనివాసరావు, ఎం.వి.ఎస్ రామకృష్ణ, వి.గోవిందు, సిహెచ్. శ్రీహరిరావు నాయుడు, జి.శ్రీనివాస్,పి.ధనలక్ష్మి, సిహెచ్.ఆర్.వి.జి ప్రసాద్, కె.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## సాంకేతిక విద్య శిక్షణా మండలి కార్యదర్శిగా విజయ కుమార్



**అమరావతి,జూలై 5 (వార్తాప్రభ) :** రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా మండలి కార్యదర్శిగా వి విజయకుమార్ నియమితులయ్యారు. సాంకేతిక విద్యా శాఖ సంచాలకురాలు డాక్టర్ బి నవ్య ఈ మేరకు ఆదేశాలు జారీ చేసారు. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న డాక్టర్ రమణబాబు పదవీ విరమణ పొందగా, నెల్లూరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ గా బాధ్యతలలో ఉన్న విజయకుమార్ కు అవకాశం లభించింది. సాంకేతిక విద్యా శాఖలో 1982లో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో లెక్చరర్గా చేరిన విజయకుమార్ అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. కందుకూరు, గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో ప్రిన్సిపాల్గా పనిచేశారు. మరో వైపు సాంకేతిక విద్యా శాఖ నేతృత్వంలో జరిగే విభిన్న కోర్సుల అడ్మిషన్ల ప్రక్రియకు ఛీఫ్ క్యాంప్ అఫీసర్ గా కూడా ప్రత్యేక విధులు నిర్వహిస్తున్నారు.

## పూడిక తీతతో 10వేల ఎకరాలు సాగు : పంతం సందీప్

- పూడిక తీత పర్యావేక్షించిన ఎమ్మెల్యే తనయుడు సందీప్



**కాకినాడ రూరల్,జూలై 5 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలంలో గుర్రపు డెక్క , పూడిక తీత పనులను ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు పంతం సందీప్ పర్యావేక్షించారు.ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు అండగా నిలబడి రైతులకు మేలు కలిగే విధంగా తన తండ్రి పంతం నానాజీ పనిచేయడం జరుగుతుందని యువ నాయకుడు పంతం సందీప్ తెలిపారు. గత ప్రభుత్వ అసమర్థత పాలన వల్ల శాఖలలో నిధులు లేక తన సొంత నిధులతో గత 20 రోజులుగా కరప మండల పరిధిలో గల రైతులకు అవసరమైన గ్రామాలకు గాను సుమారు 10,000 ఎకరాలకు నీరు అందించే పెద్ద కాలువలలో గుర్రపు డెక్క,పూడిక తీత పనులు చేయిస్తున్నామని తెలిపారు. ఆయన వెంట స్థానిక ఎన్. డి.ఎ కూటమి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ జిల్లా ప్రప్రథమ కలెక్టర్ హిమాన్షు శుక్ల బదిలీ పై కోనసీమ వాసుల ఆవేదన



**అమలాపురం,జూలై 5 (వార్తాప్రభ) :** అనగనగా ఒక చిరు నవ్వుల రారాజు. కరెక్ట్ గా రెండు ఏళ్ల 3 నెలలు క్రితం అమలాపురం జిల్లాకి వచ్చారు. జిల్లాలు విడిపోవడం.. ఆ రారాజు రావడం... ఎక్కడ ఏమి ఉందో కూడ తెలియని గందర గోళం. గజి బిజిగా ఉన్న సమయం. ఆయన ఉండాడానికి కుడా ఆఫీసు కుడా లేని జిల్లా హెడ్ క్వార్టర్స్. అయోమయం.. అసలే చీకటి.. గాఢ అంధకారం.. అన్న చందన ఉంది కొత్త జిల్లా. ఆ తరువాత వెం టనే వరదలు. కోనసీమ ను ముంచెత్తిన పరిస్థితు లు. ఐన రారాజు అధైర్య పడలేదు. మొత్తం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, ఎక్కడిక్కడ వరద ఉధృతి నీ పరిశీలిస్తూ, ప్రజా అవసరాలకు అనుగుణంగా వారికి ఏమి కావాలో చూసే ఏర్పాట్లు చేసి అందరి మన్నలను పొం దారు ఆ రారాజు. వరదలు ఐపోయి వర్షాలు కురిసి, రైతులు పంట నష్టాలు నీ దృష్టిలో ఉంచు కొని వ్యూహాలు రచించి రైతులు పంట లు బాగా పండాలి అంటే దిగువాలి వ్యవస్థ మెరుగు పరచడానికి సియస్అర్ నిధులు కేటాయించారు. డ్రెయిన్లు ఆధునీకరణ.... ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో... ఎన్నెన్నో.... అభివృద్ధి కార్యక్రమాలు. ఒకటి రెండు కాదు. ఆయన రెండు కాజ్ వేలు కట్టిస్తే, అతని పేరు పెడుతుంటే నా పేరు వద్దు రామసేతు లు గా నామకరణం చేయండి అని అభివర్ణించిన దీరో ధాతుడు. శ్రీరామ చంద్రుడు మా రాజు రారాజు అతనే కోనసీమ జిల్లా ప్రప్రథమ కలెక్టర్ హిమాన్షు శుక్ల. బదిలీ తీరని బాధను కలిగించిన కానీ ఉద్యోగ దర్మం నిర్వర్తించాలి. మరి మళ్ళీ ఏదైనా అవకాశం ఉంటే తమ జిల్లా అభివృద్ధికి తొడవాలి అని కోనసీమ జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

# మల్కాజిగిరిలో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారు

■ ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం ■ అధికారులు అధికార పార్టీ నాయకుల మాటలు విని అభివృద్ధి పనులు జాప్యం చేస్తే ప్రజలు ఊరుకోరు ■ విలేకరుల సమావేశంలో ధ్వజమెత్తిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఉద్యమకారులు, టిఆర్ఎస్ నాయకులు



**మల్కాజిగిరి,జులై 05 :(వార్తా ప్రభ (ప్రతినిధి)**లో అభివృద్ధి పనులను అడ్డుకుంటూ కొత్త సంస్కృతిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెరపైకి తీసుకువస్తున్నారని మల్కాజిగిరి కి చెందిన బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు, కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ లు అన్నారు. ఇటీవల మౌలాలి ఆర్టీసీ కాలనీలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులతో కలిసి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెళ్తే కొంతమంది కాంగ్రెస్ నాయకులను ఉసిగొల్పి ఎమ్మెల్యే ను అడ్డుకోవడం వారు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి , రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, ఉపేందర్ రెడ్డి, ఉద్యమ నాయకులు ఉస్మాన్, జీకే హనుమంతరావు మధుసూదన్ రెడ్డి, చిందం శ్రీనివాస్, వరుణ్ తేజ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రజలు మర్రి రాజశేఖర్ రెడ్డిని ఓట్లు వేసి గెలిపించారన్నారు. మల్కాజ్గిరి అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కానీ కొంతమంది అడ్డుపెట్టుకుని అభివృద్ధి పనులు చేయవద్దని అధికారులను ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు .అధికారులు కూడా అధికార పార్టీ నాయకుల మాటలు విని వారికి వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. దిగజారుడు రాజకీయాలు మానివేసి మల్కాజిగిరి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. గతంలో మౌలాలి ఆర్టీసీ కాలనీలో పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులను కలిసి విన్నపించాలని గుర్తు చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు చేయాలే తప్ప ఎన్నికల అనంతరం ఓడిపోయానని అక్కసుతో అభివృద్ధి పనులను జరగకుండా అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నిజంగా మైనంపల్లి హనుమంతరావుకి మల్కాజిగిరి అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధికి సహకరించాలని కోరారు. అధికారులు ఇప్పటికైనా చెప్పుడు మాటలు విని పనులు చెయ్యకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. మల్కాజిగిరి అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటున్న అధికారులు ఎవ్వరికి చుట్టం కాదన్నారు. రాజకీయపరంగా కొంతమంది తమతో మాట్లాడడానికి భయభ్రాంతులకు గురవుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా మల్కాజిగిరి అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# కులగణన యాక్షన్ ప్లాన్ ను ప్రభుత్వంకు త్వరగా ఇవ్వండి

బీసీ కమిషన్ చైర్మన్ వక్లాభరణం కృష్ణమోహన్ రావుకు

జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి విజ్ఞప్తి



**కూకట్ పల్లి, జులై 5 (వార్తాప్రభ)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా త్వరలో చేపట్టబోయే సామాజిక ఆర్థిక కులగణనకు సంబంధించి కార్యచరణ ప్రణాళికను త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేయాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాపురం కృష్ణమోహన్రావును జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి నేతృత్వంలో ఒక ప్రతినిధి బృందం కలిసి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆయనకు ఒక వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం నాడు ఖైరతాబాద్ లోని రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది అనంతరం దుంద్ర కుమారస్వామి విలేకరులతో మాట్లాడుతూ కుల గణన చేపట్టాలని చాలాకాలంగా బలహీనవర్గాలు కోరుతున్నారని ఆయన తెలిపారు.కాగా కులగణనకు కావలసిన మెథడాలజీ, ప్రశ్నావళి రూపకల్పన చేసి తమకు అందజేయాలని బీసీ కమిషన్ను ప్రభుత్వం కోరినందున ఆ కార్యక్రమంలో పనిచేస్తున్న బీసీ కమిషన్ కలిసి త్వరితగతిన యాక్షన్ ప్లాన్ ను పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదించాలని తమ ప్రతినిధుల బృందం చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్రావును కోరినట్లు ఆయన వివరించారు. కమిషన్ సభ్యుడు సిహెచ్ ఉపేంద్ర మరియు సీనియర్ కాంగ్రెస్ లీడర్ పిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, ప్రొఫెసర్ బాలయ్య, సంచార కులాల సంఘం జాతీయ అధ్యక్షుడు నరహరి, ఉమేష్ వి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శాంతినికేతన్ చెందిన విద్యార్థులు

**కామారెడ్డి, జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కామారెడ్డి జిల్లా స్థాయి కిడ్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి 8, 10, 12 ఏండ్ల బాలబాలికలకు నిన్న జులై 4న సెలెక్షన్స్ కావడం జరిగిందని శాంతినికేతన్ ప్రిన్సిపల్ కవిత పాఠశాల డైరెక్టర్ శ్రవణ్ కుమార్ తెలిపారు శాంతినికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు అన్నారు. భార్గవ్ రెడ్డి రాధ, యశ్వంత్ వీరు రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారని ధనుష్, బాలాజీ, హర్షవర్ధన్, అనుప్రియ, శ్రీనిక, నైనిక, నిహల్ యాదవ్ విద్యార్థులు వారి ప్రతిభ ను కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు అని డైరెక్టర్ శ్రావణ్ కుమార్ ప్రిన్సిపాల్ శ్రీమతి కవిత హర్షం వ్యక్తపరుస్తూ, పిల్లల్ని అభినందిస్తూ, పాఠశాల విద్యార్థులు చదువులోనే కాకుండా కిడ్స్ అథ్లెటిక్స్ కూడా రాణిస్తున్నారని దీనికి కారణమైన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు.

# మణుగూరు జిఎం ఆఫీస్ వద్ద ధర్నా చేపట్టిన ఐఎన్‌టియుసి నాయకులు

■ సింగరేణి ప్రైవేటీకరణను నిలిపివేయాలి ■ 17ఏ ప్రకారం ప్రభుత్వ రంగ సంస్థ బొగ్గు గనులను ఇవ్వాలి




**భద్రాద్రి కొత్తగూడెం జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర నాయకత్వం ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ పిలుపు మెరకు,జనరల్ సెక్రటరీ సి త్యాగరాజన్ ఆదేశానుసారం మణుగూరు జిఎం ఆఫీస్ వద్ద ధర్నా చేపట్టారు అనంతరంకేంద్రం బొగ్గు బ్లాకుల ప్రవేటికరుణకు వెతిరేకంగా ఉందంటూ జిఎం కి మేమోరాండం ఇచ్చారు ఈ కార్యక్రమాన్ని మణుగూరు లో ఐఎన్‌టియుసి బ్రాంచి కార్యదర్శి గట్టయ్య యాదవ్ అధ్వర్యంలో భారీ ఎత్తున్న విచేసిన ఐఎన్‌టియుసి కార్మిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు నాయకులు తెలిపారుఈ కార్యక్రమం లో ఐఎన్‌టియుసి బ్రాంచి కార్యదర్శిలు ఎస్.రాములు, షబుద్ధీన్,నాయుడు ,జాయింట్ సెక్రటరీలు జీవరత్నం,సంతోష్ చరణ్,జీవరత్నం ,రామారావు,బాగం రవి,యాకూబ్ పాషా , పలు గనుల పిట్ కార్యదర్శిలు మల్లికార్జున్, రాము, సురేష్, రామకృష్ణ, ధశరథ్,ఇతర నాయకులు డా.కె, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టాలి

■ సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు.పలు కేసుల వివరాలను గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే భాధితులకు సత్వర న్యాయం అందేలా సమగ్ర విచారణ చేపట్టి భాధ్యతగా వ్యవహారించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది అందరూ కూడా వర్టికల్స్ వారీగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, సుజాతనగర్ ఎస్సై జుబేదా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి పోరాటం చేస్తుంది

■ బిజెపి రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,జూలై 5 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు,డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలలో భాగంగా శుక్రవారం ఏక్ పేడ్ మా కే నామ్ పేరుతో శంశిగూడ క్లీన్ ఇండియా,హెల్త్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి,ఎల్లమ్మ చెరువును సందర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అసెంబ్లీ ఇంచార్జ్..రవి కుమార్ యాదవ్.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ చుట్టుపక్కల కాలనీల డ్రైనేజీ చెరువులో కలవడం వల్ల విపరీతమైన దుర్గంధపు వాసన,చెరువు శుభ్రం చేయకపోవడం వలన గుర్రపు డెక్క చేరి సాయంత్రం దోమల వలన చుట్టుపక్కల కాలనీల ప్రజలు,చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని,అలాగే ఆగిపోయిన పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని,మరియు మహంకాళి నగర్ లో కాలనీ రోడ్డుకు నిధులు మంజూరైన ఇంతవరకు పూర్తి చేయలేదని ఇలా పలు సమస్యలు స్థానిక కాలనీ వాసులు మా దృష్టికి తీసుకువచ్చారని,ప్రజల కోసం,ప్రజా సమస్యలపై పోరాడడానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలుపుతూ వీలైనంత త్వరలో సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రరావు, రామరాజు,మణి భూషణ్, నరేందర్ రెడ్డి,కమలాకర్ రెడ్డి, నర్సింగ్ యాదవ్,నరసింహ చారి,స్రవంతి,అరుణ్ కుమార్, కేశవులు,నర్సింగ్ రావు, భూపాల్ రెడ్డి రఘు,గోపాల్ రావు,బాలు యాదవ్, సాయి,నరేష్,సురేష్,సుధాకర్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు,చాంద్,రాజు,నరసింహ మొదలగు వారు పాల్గొన్నారు.

# 30 శాతం రాయితీ తో వినియోగదారులకు అందుబాటులో ఆప్కో వస్త్రాలు.

■ ఆప్కో షో రూమ్ మేనేజర్ వై గోపాలకృష్ణ


**విజయవాడ పశ్చిమ జులై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆప్కో వస్త్రాలను వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు ఆప్కో వస్త్రాల అమ్మకాల పై 30 శాతం రాయితీ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆప్కో మెగా షోరూమ్ మేనేజర్ వై గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు . రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన మంగళగిరి, బందరు, రాజమండ్రి, చీరాల, కాటన్ చీరలు, ఉప్పాడ వెంకటగిరి, మాధవరం పట్టు చీరలు, డ్రెస్ మెటీరియల్స్, దుప్పట్లు, టవల్స్, లుంగీలు వంటి చేనేత వస్త్రాలు వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఆప్కో షో రూమ్ ద్వారా అన్ని రకాల వస్త్రాల అమ్మకాలపై 30 శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. విజయవాడ ఏలూరు రోడ్డు రామమందిరం సమీపంలో గల ఆప్కో మెగా షో రూమ్‌లో



30 శాతం రాయితీ పై అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. %ఙఙ.ఖజాఎశీష్ఠుఅనశ్రీశీఎం.ఎశీఎ% అన్‌లైన్ వెబ్‌సైట్ తో పాటు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మిత్రా, పేటెమ్ వంటి అన్‌లైన్ స్టోర్స్ నుండి కూడా ఆప్కో వస్త్రాలను కొనుగోలు చేయవచ్చునని ఈ అవకాశాన్ని చేనేత వస్త్ర అభిమానులు వినియోగించుకొని చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు నేత పరిశ్రమలకు చేయూతనివ్వాలని ఆప్కో షోరూమ్ మేనేజర్ వై గోపాలకృష్ణ ఆ ప్రకటనలో కోరారు.

# ఏటూరు నాగారం కేంద్రంలో ఆర్.టి.సి. బస్ డిపో నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**ములుగు జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆర్.టి.సి. బస్ డిపో నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.ఆర్టిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం మండల కేంద్రంలో పాత టీజీ ఆర్టీసీ బస్టాండ్ ను ఆర్టీసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డి పోలో కావలసిన బంకు, వాహనాల సర్వీసింగ్ షెడ్, సీసీ రోడ్డు తదితర డిజనింగ్ నమూనా ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన సమర్పించాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో టి.జి.ఆర్.టి.సి. ఈ ఈ భాస్కర్, డి ఎం సురేష్, డి టి రాజేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# ఆపద లో ఉన్న వారికి ఆపన్న హస్తం గా ముఖ్యమంత్రి సహాయ నిధి

–శాసనసభ్యులు అరికపూడి గాంధీ

**శేరిలింగంపల్లి,జూలై 5 (వార్తాప్రభ):**గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం కి చెందిన బేబి ఆఫ్ ఆనమ్ ఫాతిమా కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా ( సీఎంఆర్ఎఫ్–ఎల్ఓసి) ద్వారా మంజూరైన 75,000/– డెబ్బై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్–ఎల్ఓసి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయినవని,అదేవిధంగా ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు చల్లా శోభన్ తదితరులు పాల్గొన్నారు

# " సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఎంతో మేలు"

– ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.



**హైదరాబాద్/ఎల్బీనగర్,జులై 5 (వార్తప్రభ)**:సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఎంతో మేలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.నాగోల్ డివిజన్ పరిధి సాయిభవానీ నగర్కి చెందిన శివకుమార్ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.వెంటనే ప్రైవేట్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ కోసం అడ్మిట్ చేశారు. డాక్టర్ల సూచన మేరకు ఎమ్మెల్యేను సంప్రదించగా వారి సిఫార్సు మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రిలీజైన ఎల్ఓసి రూ.ఒక లక్షల చెక్కును శుక్రవారం బాధితుడి తండ్రి యాదయ్యకి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం రిలీఫ్ ఫండ్ దోహదపడుతుందని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,చెరుకు ప్రశాంత్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,కాటపాకా రవి,ఇటికల యాదగిరి,నిఖిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్

**ఆదిలాబాద్ జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా పరిషత్ ల ఐదేళ్ల పదవీ కాలం ముగియడంతో జెడ్పి చైర్మన్ స్థానంలో కలెక్టర్ స్పెషల్ ఆఫీసరు గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

# డాక్టరేట్ పొందిన రా పెల్లి శ్రీధర్ కు పద్మశాలి సేవా సంస్థ వారిచే సత్కారం

**వేములవాడ, జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సేవారంగంలో డాక్టరేట్ పొందిన రా పెల్లి శ్రీధర్ ను ను వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ లోని పద్మశాలి సేవా సంస్థ వారు గురువారం ఘనంగా శాలువా తో సత్కరించారు ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సిరిపురం రమేష్ మాట్లాడుతూ తమ మిత్రుడు పద్మశాలి కుల బాంధవుడు శ్రీధర్ చేసిన సేవలను గుర్తించి డాక్టరేట్ అవార్డుఇవ్వడం గర్వ కారణంగా ఉందన్నారు అన్నారు సంస్థ మాజీ అధ్యక్షులు కొక్కుల రాజు మాట్లాడుతూ శ్రీధర్ భవిష్యత్తు లో మరెన్నో పదవులు పొందలని కోరుకుంటున్నాను అన్నారు ఈ సందర్భంగా రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ నాకు అవార్డు రాజన్న దయాని, రావడం ఎంత సంతోషం గా ఉందొ నాకు ఇంత పెద్ద ఎత్తున నా మిత్రులు కుల బంధవ్యుల ఆదరణ ఇంకా సంతోషం గా ఉంది నా వంతు ఏళ్ల వేళల నాకు తోచిన సేవలు అందిస్తాను అన్నారు ఈ కార్యక్రమం లో సంస్థ కోశాధికారి మద్దిరాల నరేష్, వేముల శ్రీనివాస్,, మరియు సభ్యులు పాల్గొన్నారు

# అమ్మ హితవు



రగులుతున్న కుంపటి
గుండెలోని వేదన
మానసిక ఒత్తిడి
చూడ నరక యాతన
కఠినమైన పలుకులు
గుండెల్లో బాకులు
మనశ్శాంతి కరువై
నలిగిపోవు మనసులు
నొప్పించు మనసుతో
ఎప్పుడూ ఉండొద్దు
కలహాలు రేపుతూ
ప్రతిఇంటికి తిరుగొద్దు
పనికిరానితనంతో
కాపురాలు కూల్చకు
నీచమైన బుద్ధితో
అపనిందలు వేయకు

**–గద్వాల సోమన్న**
9966414580

# ఎడిటోరియల్

## బిహార్ లో పేకమేడల్లా కూలుతున్న వంతెనలు

బిహార్ లో ఏం జరుగుతోంది? దేశంలో ప్రధానమంత్రి పదవికి అర్హుడుగా భావించే అధినేతల్లో నితీశ్ కుమార్ ఒకరు. అలాంటి ఆయన ఏలుబడిలో బిహార్ కొన్నేళ్లుగా తరిస్తోంది. అవినీతికి అస్కారం లేదని ఆయన గురించి చెబుతుంటారు. ఆ మాటకు వస్తే.. ఆయన బిహార్ ముఖ్యమంత్రిగా ఎంతో డెవలప్ మెంట్ ను తీసుకొచ్చారన్నప్రచారం జరిగింది. అలాంటి బిహార్ లో గడిచిన కొన్ని రోజులుగా చోటు చేసుకుంటున్న పరిణామాలు షాకింగ్ గా మారుతున్నాయి. దేశ వ్యాప్తంగా కొత్త చర్చ జరుగుతోంది?కేవలం మూడు వారాల కంటే తక్కువ సమయం.. మరింత కచ్చితంగా చెప్పాలంటే 17 రోజుల్లో బిహార్ లోని పన్నెండు వంతెనలు కూలిపోతున్న వైనం విస్మయానికి గురి చేస్తోంది. ఒకటి తర్వాత ఒకటిగా కూలుతున్న వంతెనలతో సమాధానం చెప్పలేక నితీశ్ సర్కారు సతమతమవుతోంది. తాజా పరిణామాలతో బిహార్ రాష్ట్ర ఇమేజ్ మరింత డ్యామేజ్ కావటమే కాదు నితీశ్ సమర్ధతపైనా.. ఆయన పాలన మీద కొత్త సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇదిలా ఉంటే తాజాగా కొత్త వాదనను తెర మీదకు తీసుకొచ్చింది బిహార్ ప్రభుత్వం. అదేమంటే.. వంతెనల పూడికతీత పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్లు.. నిర్వాహణ పనులను పర్యవేక్షించే అధికారుల కారణంగానే వంతెనలు కూలుతున్నట్లుగా చెబుతోంది. కాంట్రాక్టర్లకు అప్పగించిన పనుల్ని సరిగా నిర్వర్తించలేదని.. ఇంజినీర్లు సైతం తగిన జాగ్రత్తలు తీసుకోకపోవటంతో వంతెనలు కూలుతున్నట్లుగా పేర్కొంది.ఇటీవల కూలిపోయిన వంతెనలన్నీ కూడా దాదాపు 30 ఏళ్ల క్రితం నిర్మించారని.. వాటి పునాదులు లోతుగా ఉండకపోవటం..తాజాగా ప్రభుత్వం చేపట్టిన పూడికతీత పనుల వేళ.. తగిన జాగ్రత్తలు తీసుకోకపోవటంతో అన్ని వంతెనలు కూలుతున్నట్లుగా చెబుతున్నారు. వరుస పెట్టి కూలుతున్న వంతెనల వ్యవహారం రాజకీయంగా సంచలనంగా మారింది. నితీశ్ ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆర్జేడీ డిమాండ్ చేస్తోంది. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి నితీశ్ పెదవి విప్పటం లేదన్న ఆర్జేడీ.. "ఈ అవినీతి రహిత ప్రభుత్వానికి ఏమైంది? రాష్ట్ర ప్రభుత్వంలోని ప్రతి శాఖలో అవినీతి ఎంతలా రాజ్యమేలుతుందో చెప్పటానికి ఈ ఘటనలే కారణం" అంటూ ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మండిపడుతున్నారు.ఇదిలా ఉంటే.. జూన్ 18 నుంచి ఇప్పటివరకు 12 వంతనెలు కూలిపోయినా సీఎం నితీశ్ ఒక్క ప్రకటన చేయలేదన్న విమర్శకు అక్కడి అధికార పక్షం నూటిగా సమాధానం చెప్పలేకపోతున్నారు. పూడికతీత పనులు చేస్తున్నప్పుడు అజాగ్రత్తగా వ్యవహరించిన అధికారుల్ని.. కాంట్రాక్టర్లను బాధ్యుల్ని చేస్తామని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. కూలిన వాటి స్థానంలో కొత్తవి నిర్మిస్తామని.. ఆ భారాన్ని పూడికతీత పనులు చేపట్టిన కాంట్రాక్టర్ల మీదనే బాధ్యత మోపుతామని పేర్కొన్నారు. మొత్తంగా పేకమేడల్లా కూలుతున్న వంతెనల ఇష్యూ మీద బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ నోరు విప్పాల్సిన అవసరం ఉంది. లేదంటే.. కూలుతున్న వంతెనల మాదిరే ఆయన ఇమేజ్ సైతం కూలిపోవటం ఖాయమని చెప్పక తప్పదు.

## విధి వంచిత కుటుంబానికి జనసేన పార్టీ నాయకులు తిరుపతి సురేష్ చేయూత



**విజయవాడ పశ్చిమ జులై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**లేత వయస్సులో గుండె పోటుతో అకాల మృత్యువాత పడి విధి వంచనకు గురైన ఓ యువకుని కుటుంబానికి జనసేన పార్టీ నాయకులు తిరుపతి సురేష్ రూ 10 వేల ఆర్థిక చేయూత అందించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 47వ డివిజన్ లోని కలరా ఆసుపత్రి సమీపంలో నివసిస్తున్న జనసేన పార్టీ జనసైనుకుడు చిట్ల సతీష్( 33) తాపీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అతనికి భార్య విజయ, ప్రవళిక( 5) కుమార్తె ఉన్నారు. విజయ ప్రస్తుతం 8 నెలల గర్భవతి. ఇంతకాలం ఎంతో ఆనందంగా గడిపిన ఆ కుటుంబాన్ని విధి వంచించింది. సతీష్ శనివారం గుండె పోటుతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న జనసేన విజయవాడ ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి తిరుపతి సురేష్ మృతదేహాన్ని సందర్శించి 10,000రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

## తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు పల్లా సూర్యరావు కి శుభాకాంక్షలు



**విజయవాడ పశ్చిమ జులై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులు గా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం కాకుండా పోరాడిన వ్యక్తి, గాజువాక నియోజకవర్గం నుంచి రాష్ట్రంలోనే 96 వేల అత్యధిక మెజార్టీతో గెలుపొందిన యువకుడు విద్యావంతుడు ఉత్సాహవంతుడు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న వ్యక్తి పల్లా శ్రీనివాసరావు కి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టిన సందర్భంగా మంగళగిరి జాతీయ పార్టీ కార్యాలయంలో కలిసి దుష్యాలువాతో ఘనంగా సత్కరించిన ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి (రాజేంద్ర కుమార్ జైన్). తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎస్సీ సెల్. దళిత రత్న పరిశపోగు రాజేష్ పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్(ఏ ఐ వి ఎఫ్) విజయవాడ నగర అధ్యక్షులుగా పెదప్రోలు బాలసుబ్రహ్మణ్యం నియామకం



**విజయవాడ పశ్చిమ జులై 5:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ ఫౌండర్ జైన్ కుమార్ మరియు జాతీయ కార్యదర్శి జగదీష్ ఆచార్య రెండు సంవత్సరాల కాల పరిమితి తో విజయవాడ నగర అధ్యక్షుడిగా మరొకసారి పెదప్రోలు బాలసుబ్రమణ్యాన్ని నియమిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా విజయవాడ సిటీ యూత్ ప్రెసిడెంట్ పెదప్రోలు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని ఎలాంటి సమస్య కొరకైన కమ్యూనిటీ( క్యాస్ట్) సర్టిఫికెట్ల గురించి ఈ నెంబర్ లో 7036114154 సంప్రదించ వచ్చని తెలియజేశారు. జాతీయ స్థాయి నాయకులు తనపై ఎంతో నమ్మకం తో ఈ బాధ్యత అప్పగించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా స్వచ్ఛందంగా తమ కులస్తుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఆలాగే తనకు ఈ బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి రోజు ప్రజా పరిష్కార వేదిక మీకోసం - నగరపాలక సంస్థ కమిషనర్!!!

**మచిలీపట్నం జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం శుక్రవారం నగరపాలక సంస్థ పరిధిలో ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజా పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం శనివారం నుండి నిర్వహిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు ఓ ప్రకటనలో తెలిపారు. మచిలీపట్నం అన్ని డివిజన్ ప్రజలు తాగునీటి సమస్యలు, పరిసర ప్రాంతాల శానిటేషన్ సమస్యలు, విధి దీపాలు, రోడ్డు ఆక్రమణ సమస్యలు, మురుగునీటి సమస్యలు పై మికోసం లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రజా పరిష్కార వేదిక మీకోసం చరవాణి నెం 9849907989 ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం విభాగం సెలవు దినములో కూడా పనిచేస్తుందని తెలిపారు. నగరపాలక సంస్థ ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ బాపిరాజు కోరారు.

## బహుళ అమావాస్య సందర్భంగా శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానములో ప్రత్యేక పూజలు



**విజయవాడ పశ్చిమ జులై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మిల్క్ ప్యాక్టరి ఎదురుగా ఉన్న శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం లో శుక్రవారం బహుళ అమావాస్య సందర్భంగా విశేషముగా చండీ హెూమము మరియు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము నిర్వహించారు. ఈ అమావాస్య చాలా విశేష కరమైనది ఆరుద్ర నక్షత్రంతో కూడిన అమావాస్య సందర్భంగా రామలింగేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం మరియు అమ్మవారి ప్రీతికరమైన రోజున వల్ల చాలా విశేషంగా చండీహెూమ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహకు చండీ పరదేవత అనుగ్రహకు పాత్రులయ్యారు అలాగే మాధ్యనీక సమయంలో వందలాదిమందికి అన్న సమారాధన కార్యక్రమము నిర్వహించారు.

## జంతువుల ద్వారా వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

■ వి ఎమ్ సి చీఫ్ మెడికల్ ఆఫీసర్( హెల్త్) డాక్టర్ పి రత్నావళి పిలుపు

**విజయవాడ పశ్చిమ జులై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నేడు( శనివారం ) ప్రపంచ జునోసిస్ దినం సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ, పశుసంవర్ధక శాఖ, ఎన్టీఆర్ జిల్లా, జీవకారుణ్య సంస్థ భవానీపురం, మరియు సాయి బాబా సత్సంగ సేవ సమితి వారి సంయుక్త నిర్వహణలో నగరంలోని కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటరు, కె బి య న్ కాలేజ్ దగ్గర ఉదయం 7గంటలనుండి మధ్యాహ్నం 12 గంటలవరకు మరియు భవానీపురం ఐరన్ యార్డులోని జీవకారుణ్యం ఆశ్రమం, ఐరన్ కాంప్లెక్స్ వద్ద ఉదయము 9 గంటలు నుండి మధ్యాహ్నం 12 గంట వరకు వీధి కుక్కలకు మరియు పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయనున్నట్లు చీఫ్ మెడికల్ ఆఫీసర్ (హెల్త్), డాక్టర్ పి.రత్నావళి తెలిపారు.ప్రాణాంతక వ్యాధులైన ర్యాబిస్, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్ వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ర్యాబిస్ వ్యాక్సిన్ మొట్ట మొదటిగా 1885లో జులై 6న లూయిస్ పాశ్చర్ సైంటిస్ట్ మనుషుల్లో తొమ్మిదేళ్ల బాలుడిపై ప్రయోగించి ఘన విజయం సాధించారన్నారు. ఆంత్రాక్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జంతువుల నుంచి మనుషులకు ప్రాణాంతకమైన వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, డాక్టర్ బి .సోమ శేఖర్ రెడ్డి తెలిపారు.

## అత్యంత పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థ

■ కార్డుదారులకు సకాలంలో సరుకులు అందేలా చూడాలి ■ రేషన్ బియ్యం దారిమళ్లకుండా గట్టి నిఘా ఉంచాలి ■ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**విజయవాడ పశ్చిమ జులై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో కార్డుదారులకు సకాలంలో సరుకులు అందేలా అధికారులు, సిబ్బంది కృషిచేయాలని.. ఎక్కడా రేషన్ బియ్యం దారిమళ్లకుండా గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ సృజన... పౌరసరఫరాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. సీజన్ల వారీగా ధాన్యం సేకరణ, మిల్లింగ్, ఎండీయూల ద్వారా సరుకుల పంపిణీ, రేషన్ బియ్యం దారిమళ్లకుండా నిఘా, కేసుల నమోదు, విచారణ తదితరాలపై చర్చించారు. జిల్లాలో దాదాపు ఆరు లక్షల కార్డులున్నాయని.. ప్రతి నెలా 374 ఎండీయూల ద్వారా లబ్ధిదారులకు సరుకులు అందజేస్తున్నట్లు వివరించారు. ఖరీఫ్-2024 ధాన్యం సేకరణకు సంబంధించి ఇప్పటినుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని సిద్ధంగా ఉండాలన్నారు. బహిరంగ మార్కెట్లో నిత్యావసర సరుకుల ధరలు అదుపులో ఉండేలా సమన్వయ శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జి.వెంకటేశ్వర్లు, డీఎస్వో జి.మోహన్‌బాబు పాల్గొన్నారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖ భూములు పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్



**విస్సన్నపేట జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలో పుట్రేల విసన్నపేట గ్రామాలలో ఉన్న దేవాలయ భూములను దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కలెక్టర్ కృష్ణకుమారి పరిశీలించారు. ఏ ఏ నెంబర్లలో ఎవరెవరు ప్రస్తుతం ఉన్నారు అన్న విషయాలను సమగ్రంగా పరిశీలించి రికార్డు చేయడం జరిగింది. చట్టం తన పని తాను చేసుకుని వెళుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మారెమ్మ గుడి ఎగ్జిక్యూటివ్ ఈవో వై సీతారామయ్య దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వేంపాడు బ్రిడ్జి రిపేర్లు చేయండి

■ బిజెపి సీనియర్ నాయకులు ఎన్ సూరిబాబు

**విస్సన్నపేట జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ ఏలూరు జిల్లాలను అనుసంధానం చేస్తూ ఆంధ్ర తెలంగాణ రహదారైనా విస్సన్నపేట సత్తుపల్లి రహదారి కలగర వేంపాడు మేజర్ బ్రిడ్జి రిపేర్లు చేయాలని బిజెపి సీనియర్ నాయకులు నిగామాను సూరిబాబు విజ్ఞప్తి చేశారు.సుదీర్ఘకాలంగా గోతులతో వర్షపు నీరు నిలిచి బ్రిడ్జి ఇనుప సువ్వలు బయటపడ్డాయని భారీ వాహనాల రాకపోకలతో ప్రమాదాలు నిరోధించేందుకు యుద్ధ ప్రాతిపదిక చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## పోర్ట్ నిర్మాణ పనులను వేగవంతం చెయ్యాలి-జిల్లా కలెక్టర్!!!



**మచిలీపట్నం జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, పోర్టు కనెక్టివిటీ రైలు రోడ్డు మార్గాల ఏర్పాటుకు భూసేకరణ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పోర్టు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు, పోర్టు కనెక్టివిటీ రోడ్డు రైలు మార్గాల ఏర్పాటుకు భూ సేకరణ సమస్యలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ బందరు పోర్టు నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు వేగవంతం గావించాలన్నారు. ముఖ్యంగా బందరు పోర్టు కనెక్టివిటీ రైలు రోడ్డు మార్గాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో సమస్యలు పరిష్కరించేందుకు తీసుకోవలసిన చర్యలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. తదుపరి ఎలాంటి లీగల్ సమస్యలు రాకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయాలని రెవిన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, బందరు ఆర్డిఓ ఎం వాణి, మ్యారీ టైం బోర్డు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్రావు, మెరైన్ డివిజన్ డిఈఈ ఎం. శివయ్య, ఏఈ రామకృష్ణ, తాసిల్దార్ వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపర్నెంట్ తేజేశ్వరరావు, మేఘా ప్రతినిధులు రాఘవేంద్ర, తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలోమొక్కలు నాటే కార్యక్రమం!!!



**మచిలీపట్నం జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం, శుక్రవారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు ఇందులో భాగంగా శుక్రవారం బందరు కోట ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు అంబటి అశోక్ తలశిల దామోదర్ ముదిగొండ శాస్త్రి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘుకాంత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుఎం అరవింద్ విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా లేడీ యాంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ తలశిల దామోదర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కుమొక్కలు నాటే కార్యక్రమాన్ని మచిలీపట్నం లో ముమ్మరం చేస్తున్నామన్నారు పాఠశాలలుకార్యాలయాలు కళాశాలల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులు ముందుకు రావాలన్నారు విద్యార్థులు మొక్కలకు నీరు పోసే అలవాటు చేయాలన్నారు అలా చేస్తే ఒక మొక్క తనతో పాటు ఎదుగుతుందన్నారు

## పెంపుడు కుక్కల యజమానులు ఉచిత రాబిస్ వ్యాక్సినేషన్ వినియోగించుకోవాలి.

■ వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. ముస్తఫా ఖాన్.



**కైకలూరు జూలై 5 (వార్తా ప్రభ)** నేడు(శనివారం) ప్రపంచ జూనోసిస్ దినం సందర్భంగా,కైకలూరు మండలంలోని పశువైద్య కేంద్రాలైన సీతనపల్లి, పల్లేవాడ, భుజబలపట్నం,మరియు కలిదిండి మండలంలో ఉన్న పశు వైద్య కేంద్రాలలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు యాంటీ రాబిస్ టీకాలు,కుక్కలకు ఉచితంగా వేయబడతాయని,పెంపుడు కుక్కల యజమానులు గమనించి ఈ ఉచిత యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ ను కైకలూరు మరియు కలిదిండి మండల కుక్కల యజమానులు ఉపయోగించుకోవాలని, ప్రాణాంతక వ్యాధి అయిన రేబిస్ ప్రజలకు ప్రబలకుండా జాగ్రత్తలు,తీసుకోవాలని యజమానులు పెంపుడు కుక్కలకు ఖచ్చితంగా,యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ చేయించాలని కైకలూరు పశువైద్య అధికారులు వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి ముస్తఫా ఖాన్ తెలియజేశారు.

## నేడు పశు వైద్యశాలలో జూనోసిస్ డే పై అవగాహన



**చేజర్ల జులై 05 (వార్తాప్రభ)** ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా శనివారం మండల కేంద్రమైన చేజర్ల పశు వైద్యశాల నందు శనివారం ఉచితంగా యాంటీ రాబిస్ టీకా కుక్కలకు చేయబడునని చేజర్ల మండల పశు వైద్యాధికారి వి రాజేష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇది జంతువుల నుండి మానవులకు సంక్రమించే వ్యాధుల్లో అతి ముఖ్యమైన రేబిస్ వ్యాధి అని తెలిపారు. ఈ వ్యాధి నివారణ కొరకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చెయ్యండి:కలెక్టర్

**సింగనమల జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నార్పల మండలం గూగుడు గ్రామంలో ఈనెల 7 నుండి జరగనున్న శ్రీ కుల్లాయి స్వామి ఉత్సవాలకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చెయ్యాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆలయం వద్ద అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు జరిగిన పనుల పురోగతి పై సమీక్షించారు. అధికారులు అందరూ సమన్వయంతో ఉత్సవాలు విజయవంతం చెయ్యాలని కోరారు.

# అట్టహాసంగా జనసేన నేత శ్రీకాంత్ జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నం, జూలై 5 (వార్తా ప్రభ ప్రతినిధి):**– జనసేన పార్టీ పట్ల అంకిత భావం, నిబద్ధత కలిగిన నాయకుడు బొళియశెట్టి శ్రీకాంత్ అని పలువురు వక్తలు అన్నారు. జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఆంధ్రా జోన్ కో – కన్వీనర్ బొళియశెట్టి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు కొండపల్లి పట్టణంలో గురువారం రాత్రి అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వక్తలు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి నిబద్ధతతో పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన శ్రీకాంత్ అభినందనీయులన్నారు. అనేక సేవా కార్యక్రమాలతో జనసేన పార్టీని, పార్టీ సిద్ధాంతాలను ఆయన ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లగలిగారని చెప్పారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలబడే శ్రీకాంత్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని ప్రశంసించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ఆయన శక్తివంచన లేకుండా కృషి చేశారని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. శ్రీకాంత్ ను పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ,సీనియర్ నాయకుడు వై.నాగేశ్వరరావు, తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి మానుబోలు శ్రీనివాసరావు, కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, పోసాని కోటేశ్వరరావు, చుట్టుకుదురు శ్రీనివాసరావు, బాలాజీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్, మైలవరం నందిగామ జగ్గయ్యపేట తిరువూరు నూజివీడు నియోజకవర్గాల నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మంది వ్యక్తులుకు జైలు మరియు జరిమానా విధించిన న్యాయస్థానం

**విజయవాడ పశ్చిమ జులై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పి.హెచ్.డి. రామకృష్ణ అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ నేపథ్యంలో శుక్రవారం 1వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 20 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత రైల్వే కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి ఆర్.వి.శర్మ , 20 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు.ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి. రామకృష్ణ తెలియజేశారు.

# విజయవాడ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు.







**విజయవాడ పశ్చిమ జులై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ, ఆదేశముల మేరకు, రమేష్ హాస్పిటల్ జంక్షన్ వద్ద ట్రాఫ్ఫిక్ నియమ నిభందనలు మరియు హెల్మెట్ ధరించడం వల్ల కలుగే ఉపయోగాలపై శుక్రవారం అవగాహనా కార్యక్రమము ట్రాఫిక్ డి.సి.పి. కే.చక్రవర్తి చేపట్టినారు. ఈ నేపథ్యంలో హెల్మెట్ ధరించడం మరియు మోటారు వాహన చట్టాలను గౌరవించిన వాహనదారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డి.సి.పి మాట్లాడుతూ.....వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదములను నివారించుటకు సమాజంలో ప్రతి పౌరుడు తప్పనిసరిగా చట్టాలను గౌరవిచాలని, ప్రతిఒక్కరూ తమతమ గమ్య స్థానములకు సురక్షితంగా వెళ్ళేందుకు రహదారి నియమ నిభందనలకు అనుగుణంగా మోటారు వాహన నిబంధనలను పాటిస్తూ వాహనములను నడపాలని తెలిపారు.ఈ అవగాహనా కార్యక్రమములో ట్రాఫిక్ డి.సి.పి. కే.చక్రవర్తి , ట్రాఫిక్ అడిషనల్ డి.సి.పి., డి.ప్రసాద్ , 4వ ట్రాఫిక్ ఏ.సి.పి. యం.జనార్ధన్ మరియు ఇన్స్పెక్టర్లు, సేఫర్ ఇండియా రోడ్స్ సంస్థ ఓజా , వీడు రోడ్ సేఫ్టీ సంస్థ వాసు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పర్సనల్ సెక్రటరిగా కడప ఆర్డీఓ

**అమరావతి, జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓఎస్డీగా, పర్సనల్ సెక్రటరీగా కడప ఆర్డీఓ మధుసూదన్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నికలను పటిష్టంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. కడప ఆర్డీఓ మధుసూదన్ సేవలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రికి ఓఎస్డీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పవన్ కళ్యాణ్ ను కలిసి ఆయన పుష్పగుచ్ఛం అందజేశారు.



# రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోండి

■ వ్యవసాయ శాఖ మంత్రి కీ టిడిపి నేతల వినతి



**ఇబ్రహీంపట్నం జూలై 05(వార్తా ప్రభ ప్రతినిధి):**–రాష్ట్ర ఆదాయంలో రైతు దే అగ్ర భాగమని అలాంటి రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చం నాయుడుకు విజ్ఞప్తి చేశారు మైలవరం నియోజకవర్ టిడిపి నాయకులు.రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు జంపాల సీతారామయ్య, విజయబాబులు అమరావతిలో రసాయ శాఖ మంత్రి ఆయన కార్యాలయంలో శుక్రవారం నాడు మర్యాద పూర్వకంగా కలిసారు. రైతు కష్టాలు వ్యక్తి వ్యవసాయ శాఖ మంత్రిగా రావటం శుభపరిణామం అని, రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం ఉందని, రైతులకు ఉద్యాన వ్యవసాయ పంటలకు గత టిడిపి ప్రభుత్వం లో లభించిన అనేక రాయితీలను, పథకాలను రద్దు చేసిందని వివరించారు. ముఖ్యంగా బిందు తుంపర్ల సేద్యానికి టిడిపి ప్రభుత్వం ఇచ్చిన 90 శాతం సబ్సిడీని వైసీపీ రద్దు చేయడం దారుణమని తెలిపారు. మైలవరం నియోజకవర్గంలో ఉన్న మామిడి రైతులను ఆదుకునేందుకు ఈ ప్రాంతంలో మామిడి ఆధారిత పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని కోరారు. మామిడి ద్వారా ఒరుగులు, పచ్చళ్ళు, తాండ్ర వంటి అనేక ఉత్పత్తులు చేసుకునే అవకాశం ఉందని తద్వారా రైతాంగానికి అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. మామిడి ఆధారత పరిశ్రమ లేకపోవడం వల్ల గుజరాత్ మహారాష్ట్ర లతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వాటిని దిగుమతి చేసుకోవలసి వస్తుందని,తాడేపల్లిగూడెం లో ఉన్న రీసెర్చ్ స్కాలర్స్ చేత,ఉన్న ఉద్యాన పంటలపై పరిశోధనలు చేయించాలన్నారు. రైతులకు కావలసిన సలహాలు సూచనలు అందించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. పకృతి వైపరీత్యాల వల్ల పంటలు కోల్పోయిన నష్టపోతున్న ఉద్యానపంటల రైతులను ఆదుకునేందుకు ఉద్యాన పంటలకు పంట బీమా వర్తింపు చేయాలన్నారు. రైతును రాజును చేస్తేనే రాష్ట్ర ఆదాయం బాగుంటుందన్నారు. మైలవరం ఏఎంసీలో త్వరలో ఉద్యాన వ్యవసాయ పంటలకు సంబంధించి రైతులతో ఒక ప్రత్యేక సదస్సును నిర్వహించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని వారు అచ్చం నాయుడు ను కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఏఎంసీ మాజీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి




**విజయవాడ పశ్చిమ జులై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని టప్పర్‌వేర్ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఏపీ ఎండీ టీ హేమవతిరాజ్యలక్ష్మీ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఉమెన్స్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత స్కూటీ ట్రైనింగ్ క్యాంపు ముగింపు సందర్భంగా సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన హేమవతిరాజ్యలక్ష్మీ మాట్లాడుతూ మహిళలు తమ కాళ్లపై తాము నిలబడే దిశగా అడుగులు వేయాలన్నారు. ఆ క్రమంలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మహిళలు సమాజంలో ముందుకు సాగాలని సూచించారు. కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం తమ కళాశాల ఉమెన్స్ స్టడీ సెంటర్ విభాగం పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు టీ విజయలక్ష్మీ, సెంటర్ కన్వీనర్ వీ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి సహకరించండి



**కాకినాడ, జులై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత వైసిపి ప్రభుత్వం నిర్వాకం వల్ల వైద్యరంగం పూర్తిగా కుదిలైందని, దీన్ని అధిగమించి పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయాలని కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం ఆయన అమరావతిలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కాకినాడ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు, బోధన ఆసుపత్రులను అభివృద్ధి చేయడంతో పాటు, మెరుగైన సేవలు అందించేందుకు సహకరించాలని కోరారు. అలాగే కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో జరిగిన అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన తీసుకోవాలని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కోరారు. అలాగే గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరడంతో పాటు జిల్లా పర్యటనకు విచ్చేయాలని మంత్రి ని ఆహ్వానించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన కాకినాడ జిల్లాలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# రేషన్ దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

**మైలవరం జులై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:మైలవరం పట్టణంలోని రెండు రేషన్ దుకాణాలలో విజిలెన్స్ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.రేషన్ షాపు నెం.8, షాపు నెం.44 లో రేషన్ స్టాక్ లలో వ్యత్యాసాలు ఉండటంతో వారిపై 6ఏ కేసు నమోదు చేశారని పిడిఎస్ డిటి మాధవి లత తెలిపారు. షాపు నెం.44 లో 400 కిలోలు (4 క్వింటాల్ ) బియ్యం అదనంగా ఉన్నాయని విజిలెన్స్ అధికారులు గుర్తించడం జరిగిందన్నారు.అలాగే 8వ షాపు లో 6 క్వింటాళ్ల బియ్యం అదనం గా ఉండటం పై ఆరా తీశారని అవి పాఠశాలకు పంపించాల్సిన బియ్యమని డీలర్ విజిలెన్స్ అధికారులకు చెప్పడం జరిగిందని తెలిపారు.విజిలెన్స్ అధికారుల వెంట గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# అసెంబ్లీ మీడియా కమిటీలో ఎపిఎంఎఫ్ కు ప్రాతినిధ్యం కల్పించాలి

## –స్పీకర్ అయ్యన్నపాత్రుడికి ఢిల్లీబాబురెడ్డి వినతి



**అమరావతి, జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ శాసనసభ మీడియా అడ్వయిజరీ కమిటీలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఎపిఎంఎఫ్)కు ప్రాతినిధ్యం కల్పించాలని ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పి. ఢిల్లీబాబురెడ్డి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు ఢిల్లీబాబురెడ్డి సారథ్యంలోని ఎపిఎంఎఫ్ ప్రతినిధి బృందం అసెంబ్లీ ఛాంబరులో స్పీకర్ అయ్యన్నపాత్రుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడికి ఎపిఎంఎఫ్ తరపున వినతిపత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, న్యూస్ ఏజన్సీస్, వెబ్ మీడియా, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ తరపున రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం, హక్కుల సాధన కోసం కీలకపాత్ర పోషిస్తున్న విషయాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడికి ఢిల్లీబాబురెడ్డి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎపిఎంఎఫ్ ను రికగ్నైజ్ చేయడంతో జర్నలిస్టుల వృత్తిపరమైన అన్ని కమిటీలలో కూడా ప్రాతినిధ్యం కల్పించిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వం ఎపిఎంఎఫ్ పట్ల సవతితల్లి ప్రేమను ప్రదర్శించి అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీలో స్థానం ఇవ్వలేదని స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. భవిష్యత్తులో నియమించే అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఎపిఎంఎఫ్)కు ప్రాతినిధ్యం కల్పించాలని ఢిల్లీబాబు రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతినిధి బృందంలో ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్, ఎపిఎంఎఫ్ నాయకులు ఐ. వెంకట్రామరాజు, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ ( ఐ.జే .యు) ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వల్లూరు ప్రసాద్ కుమార్,,పీతల అప్పాజీ కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రజ్యోతి డిప్యూటీ ఎడిటర్ గా పనిచేసిన గారపాటి ఉపేంద్ర బాబు ఆయన స్వగ్రామం కాసరనేనివారిపాలెంలో మృతిచెందారు. ఆయన భౌతిక కాయాన్ని శుక్రవారం ఉదయం 11 గంటలక విజయవాడ స్వర్గపురి క్రిమిటోరియం వద్ద సందర్శించి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, పద్మ, సాంబశివరావు తదితరులు–**వార్త ప్రభ,విజయవాడ**

# మండలిలోనూ ఖాతా తెరిచిన జనసేన!



**అమరావతి, జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శాసనమండలికి ఎమ్మెల్యే కోటాలో ఖాళీలో అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలను టీడీపీ, జనసేన దక్కించుకున్నాయి. టీడీపీ తరఫున మాజీ మంత్రి, మాజీ ఎంపీ సి.రామచంద్రయ్య, జనసేన పార్టీ తరఫున డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు.రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఎమ్మెల్యే కోటాలోనివే కావడం, శాసనసభలో వైసీపీకి కేవలం 11 స్థానాలు మాత్రమే ఉండటంతో ఆ పార్టీ గెలవడానికి ఆస్కారం లేకుండా పోయింది. దీంతో వైసీపీ తరఫున ఎవరూ బరిలో నిలవలేదు. దీంతో టీడీపీ, జనసేన పార్టీల నుంచి పోటీ చేసిన సి.రామచంద్రయ్య, పిడుగు హరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,రామచంద్రయ్య, హరిప్రసాద్ మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారు. మరెవరూ నామినేషన్లు దాఖలు చేయలేదు. దీంతో వీరిద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికయినట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. వీరిద్దరూ గెలవడానికి కావాల్సిన సంఖ్యా బలం కూటమి ప్రభుత్వానికి ఉన్న సంగతి తెలిసిందే.కాగా ఎన్నికల ముందు వైసీపీ ఎమ్మెల్సీలుగా ఉన్న సి.రామచంద్రయ్య, మహ్మద్ ఇక్బాల్ టీడీపీ తీర్థం పుచ్చుకున్న సంగతి తెలిసిందే. మహ్మద్ ఇక్బాల్ తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి టీడీపీలో చేరగా రామచంద్రయ్య తన పదవికి రాజీనామా చేయకుండా టీడీపీలో చేరారు. దీంతో వైసీపీ ఫిర్యాదుతో శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు.. రామచంద్రయ్యపై అనర్హత వేటు వేశారు.ఈ క్రమంలో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీల్లో తిరిగి సి.రామచంద్రయ్యకు మళ్లీ టీడీపీ అవకాశమిచ్చింది. మిత్రపక్షం జనసేనకు ఒకటి ఇవ్వాల్సి ఉన్న నేపథ్యంలో మరో స్థానాన్ని ఆ పార్టీకి ఇచ్చారు.కాగా సి.రామచంద్రయ్య గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీఆర్, కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గాల్లో మంత్రిగా పనిచేశారు. టీడీపీ తరఫున రాజ్యసభ సభ్యుడిగానూ పనిచేశారు. 2019 ఎన్నికల ముందు వైసీపీలో చేరిన ఆయనకు ఎమ్మెల్సీ పదవి దక్కింది. ఇటీవల ఎన్నికల ముందు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు.అలాగే పిడుగు హరిప్రసాద్ గతంలో వివిధ పత్రికల్లో, న్యూస్ చానెళ్లలో జర్నలిస్టుగా పనిచేశారు. వివిధ రాజకీయ, సామాజిక అంశాలపై ఆయనకు మంచి అవగాహన ఉంది. జనసేన ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో కొనసాగుతున్నారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు రాజకీయ కార్యదర్శిగా ఉన్నారు.

# మంత్రి సవితమ్మకి యుటి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు వినతి

**పెనుగొండ జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యుటి ఎఫ్ శ్రీసత్య సాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పెనుకొండ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంత్రి సవితమ్మని కలసి జీ. ఓ. 117 ను రద్దు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయచంద్ర రెడ్డి, ఎం. సుధాకర్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల విలీనం చేపట్టి ప్రాథమిక విద్యా వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందన్నారు.

# కేవలం ఐదు రోజుల్లోనే లక్షదాటిన అమర్నాథ్ భక్తుల సంఖ్య.. హరహర నామస్మరణతో మారుమ్రోగుతున్న హిమగిరులు



హిందువులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూసే అమర్‌నాథ్ యాత్ర ఇప్పటికే మొదలైంది. జూన్ 29వ తేదీన మొదలైన ఈ అమర్నాథ్ యాత్ర ఈ ఏడాది గత రికార్డ్ లను బద్దలుకొట్టి సరికొత్త రికార్డులను సృష్టించే దిశగా అడుగులు వేస్తోందని శ్రీ అమర్‌నాథ్‌జీ పుణ్యక్షేత్రం బోర్డు అధికారులు వెల్లడించారు. గత సంవత్సరం అమర్ నాథ్ యాత్ర మొదటి ఐదు రోజులలో దాదాపు 50,000 మంది యాత్రికులు మందిరానికి చేరుకున్నారు. ఈ ఏడాది ఆ రికార్డ్ ను చెరిపేస్తూ జూన్ 29న ప్రారంభమైనప్పటి నుంచి అంటే కేవలం ఐదు రోజుల్లోనే లక్ష మందికి పైగా భక్తులు 'దర్శనం' చేసుకున్నారని తెలిపారు. మరో బ్యాచ్ 5,696 మంది యాత్రికులు ఈరోజు (గురువారం) కాశ్మీర్‌కు బయలుదేరారని అధికారులు తెలిపారు. అమరనాథ్ యాత్ర కోసం "5696 మంది యాత్రికుల బృందం గురువారం జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్ నుంచి రెండు ఎస్కార్ట్ కాన్వాయ్‌లలో లోయకు బయలుదేరింది. వీరిలో 2028 మంది యాత్రికులు తెల్లవారుజామున 3.13 గంటలకు 97 వాహనాలతో కూడిన ఎస్కార్టెడ్ కాన్వాయ్‌లో ఉత్తర కాశ్మీర్ లోని బల్తాల్ బేస్ క్యాంప్‌కు బయలుదేరాయి, 3,668 మంది 122 వాహనాలతో కూడిన మరో ఎస్కార్టెడ్ కాన్వాయ్‌లో తెల్లవారుజామున 3.40 గంటలకు దక్షిణ కాశ్మీర్ నున్వాన్ (పహల్గామ్) బేస్ క్యాంపుకు బయలుదేరారు. అయితే ఉదయం తేలికపాటి వర్షం,, ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. అంతేకాదు రెండు యాత్ర మార్గాల్లో వాతావరణం సాధారణంగా మేఘావృతమైన ఉంటుందని వాతావరణ శాఖ ( మెట్ ) అంచనా వేసింది. అమర్నాథ్ యాత్రికులు యాత్ర చేయడానికి 48 కి.మీ పొడవైన సాంప్రదాయ పహల్గామ్ మార్గాన్ని లేదా తక్కువ 14 కి.మీ పొడవైన బాల్తాల్ మార్గంలో ప్రయాణిస్తారు. పహల్గామ్ మార్గంలో ప్రయాణించేవారు అమర్నాథ్ గుహ మందిరానికి చేరుకోవడానికి నాలుగు రోజులు పడుతుంది. బాల్తాల్ మార్గంలో వెళ్లే మంచి శివలింగాన్ని దర్శనం చేసుకున్న తర్వాత అదే రోజు బేస్ క్యాంపుకు తిరిగి వస్తారు. సముద్ర మట్టానికి 3888 మీటర్ల ఎత్తులో ఉన్న గుహ మందిరంలో సహజంగా మంచు లింగం రూపాన్ని సంతరించుకుంటుంది. ఈ లింగం చంద్రుని కళల ఆధారంగా పెరగడం క్షీణించడం జరుగుతుంది. ఈ మంచు లింగం నిర్మాణం శివుని పౌరాణిక శక్తులకు ప్రతీక అని భక్తులు నమ్మకం. ఈ సంవత్సరం దాదాపు 300 కి.మీ పొడవైన జమ్మూ-శ్రీనగర్ హైవే వెంబడి.. జంట యాత్రా మార్గాలు, రెండు బేస్ క్యాంపులు, యాత్ర జరిగే సమయంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా చూసేందుకు.. గుహ మందిరం వద్ద యాత్రను సాఫీగా జరిగేలా అధికారులు విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. 124కి పైగా 'లంగర్లు' (కమ్యూనిటీ కిచెన్‌లు) రెండు మార్గాల్లో .. ట్రాన్సిట్ క్యాంపుల వద్ద, గుహ మందిరం దగ్గర ఏర్పాటు చేయబడ్డాయి. ఈ సంవత్సరం దాదాపు 7,000 మందికి పైగా 'సేవాదార్లు' (వాలంటీర్లు) యాత్రికులకు సేవ చేస్తున్నారు. రెండు మార్గాల్లో యాత్రికుల కోసం హెలికాప్టర్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి.

## గుప్త నవరాత్రి పూజ శుభ సమయం, కలశాన్ని ఏర్పాటు చేయడానికి నియమాలు ఏమిటంటే

హిందూ మతంలో నవరాత్రులకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ నవరాత్రులను ఏడాదికి నాలుగు సార్లు జరుపుకుంటారు. ఆషాఢ మాసంలో జరుపుకునే నవరాత్రులను గుప్త నవరాత్రులు అని అంటారు. ఈ ఏడాది గుప్త నవరాత్రులు ఆషాఢ మాసం శుక్ల పక్షం పాడ్యమి తిథి నుంచి ప్రారంభం కానున్నాయి. అంటే ఆషాఢ గుప్త నవరాత్రి 2024 జూలై 06వ తేదీ శనివారం ప్రారంభమై జూలై 15వ తేదీ సోమవారం ముగుస్తాయి. ఈ గుప్త నవరాత్రులలో దుర్గాదేవి 9 రూపాలను పూజిస్తారు. నవరాత్రులు సంవత్సరానికి 4 సార్లు వస్తాయి. ప్రతి నవరాత్రికి దాని సొంత ప్రాముఖ్యత ఉంది. తాంత్రిక ధ్యానం చేసే వారికి ఈ గుప్త నవరాత్రులు అత్యంత ప్రత్యేకమైనవి. గుప్త నవరాత్రులలో ఆచారాలు, మంత్ర తంత్రాలతో దుర్గాదేవిని పూజించడం ద్వారా అన్ని రకాల వ్యాధులు, దుఃఖాలు, దోషాలు తొలగిపోతాయని నమ్మకం. గుప్త నవరాత్రుల మొదటి రోజున కలశ స్థాపన చేస్తారు. ఈ కలశ స్థాపనకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఎందుకంటే సకల దేవతలు ఈ కలశంలో కొలువై ఉంటారని విశ్వాసం. దశాబ్దాల తర్వాత పునర్వసు నక్షత్రంలో ఈ ఏడాది గుప్త నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. గుప్త నవరాత్రులలో దుర్గాదేవిని 10 మహావిద్యలను తాంత్రిక పద్ధతిలో పూజిస్తారు. నవరాత్రి మొదటి రోజున ఘట స్థాపన చేస్తారు. అంటే కలశాన్ని స్థాపించడానికి చాలా మంది రాగి, ఇత్తడి లేదా మట్టితో చేసిన కుండని ఉపయోగిస్తారు. నవరాత్రి సమయంలో కలశానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. కనుక కలశం కొత్తగా, స్వచ్ఛంగా ఉండటం చాలా ముఖ్యం. ఇది దుర్గాదేవిని సంతోషపరుస్తుంది. కోరిని కోరికలను నెరవేరుస్తుంది. కలశాన్ని ఎలా స్థాపించాలంటే? నవరాత్రి మొదటి రోజున పూజ సమయంలో ఏర్పాటు చేసిన కలశాన్ని పూజ ముగిసిన తర్వాత మాత్రమే తీసి ప్రవహిస్తున్న నదిలోకి విడిచిపెడతారు. అందుకే గుప్త నవరాత్రులలో మట్టితో చేసిన కలశాన్ని మాత్రమే ప్రతిష్టించాలి. ఎందుకంటే మట్టిని అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. మట్టితో చేసిన కలశం ప్రతిష్టించిన తర్వాత ఆ కలశంలో కలువ పువ్వులు, గంగాజలం, ఎరుపు రంగు వస్త్రం, అక్షతలు వేసి కలశంపై పై కొబ్బరికాయను తప్పనిసరిగా ఉంచాలి. మట్టితో చేసిన మూతను పక్కన పెట్టుకోవాలి. కలశ స్థాపనకు అనుకూలమైన సమయం : ఆషాఢ మాసం గుప్త నవరాత్రులలో ఘట స్థాపనకు జులై 6వ తేదీ ఉదయం 5.11 నుండి 7.26 వరకు అనుకూల సమయం. ఈ సమయంలో మీరు కలశాన్ని స్థాపించవచ్చు. ఈ ముహూర్తంలో కలశ స్థాపన కుదరకపోతే జూలై 6న అభిజీత్ ముహూర్తంలో అంటే ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చేయవచ్చు. ఈ రెండు శుభ సమయాల్లో కలశ స్థాపన చేయడం శుభప్రదం. కలశ స్థాపన నియమాలు : కలశాన్ని అమర్చేటప్పుడు, మట్టి కలశంపై ఎక్కడా నల్ల మచ్చలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కలశంలో ఎక్కడైనా నల్ల మచ్చ ఉంటే.. దానిని సరిచేయండి. లేకపోతే పూజ ప్రభావం ప్రతికూలంగా ఉండవచ్చు. కలశాన్ని ఎల్లప్పుడూ ఈశాన్య దిశలో ఏర్పాటు చేయాలి. కలశాన్ని ఇతర దిశలోనైనా ఏర్పాటు చేస్తే ఇంట్లో ప్రతికూల శక్తి నివసిస్తుందని నమ్మకం. విరిగిన లేదా పాడైన మట్టి కుండను ఎప్పుడూ ఏర్పాటు చేయవద్దు. ఇలా చేయడం వల్ల దుర్గా దేవికి అసంతృప్తి కలుగుతుంది..

# పరాయి స్త్రీ మోజులో పడి దారుణ హత్యకు గురైన వ్యక్తి

■ హత్య కేసును చేదించిన జగదిరిగుట్ట పోలీసులు ■ అక్రమ సంబంధమే హత్యకు గల కారణాలు



**జగద్గిరిగుట్ట జూలై 5 (వార్తాప్రభ)** : జగద్గిరిగుట్ట వెంకటేష్ నగర్ లో గత నెల జూన్ 28న జరిగిన హత్య కేసులో నిందితులను జగద్గిరిగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలు హత్యకు గల కారణాలను పోలీసులు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి వెంకటేశ్వర్ నగర్ లో జూన్ 28న జరిగిన హత్య సంచలనం రేకెత్తించింది. మృతుడు గాజుల అనిల్ కుమార్ స్వస్థలం మెదక్ జిల్లా అల్లాదుర్గం ఇతనికి 2008లో భాగ్యలక్ష్మి తో వివాహం జరిగింది. అనంతరం ఇతను హైదరాబాదుకు వచ్చి కూకట్పల్లి పరిసర ప్రాంతాల్లో నివాసం ఏర్పరచుకున్నాడు. తన భార్య భాగ్యలక్ష్మి గతంలో ప్రైవేట్ స్కూల్లో, అదేవిధంగా క్లాత్ షోరూంలో పని చేసిందని, ప్రస్తుతం కూకట్పల్లి జయానగర్ లో బ్యూటీ పార్లర్ ను ప్రారంభించిందని తెలిపారు. మృతుడు అనిల్ కుమార్ సొంతగా ఐదు అంబులెన్స్ లు మెయింటెనెన్స్ చేస్తూ ఉండేవాడు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇదిలా ఉండగా మృతుడు అనిల్ కుమార్ కు కొన్ని సంవత్సరాల క్రితం కృష్ణవేణి అనే ఆవిడతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త అక్రమ సంబంధానికి దారితీసింది. కృష్ణవేణి మూడు సంవత్సరాల క్రితం భర్తతో గొడవపడి తన పిల్లలతో సహా కుకట్ పల్లి వచ్చి అద్దె ఇంట్లో ఉంటుంది. ఇదే క్రమంలో అనిల్ కు కృష్ణవేణికి పరిచయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న అనిల్ భార్య భాగ్యలక్ష్మి వారిని చాలాసార్లు మందలించింది. తన అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్న భార్యపై కక్ష పెంచుకున్న అనిల్ తనని మానసికంగా వేధించేవాడు. ఈ దశలో మృతుడు అనిల్ శ్రీనివాస్ నగర్ లో ఇల్లు కొని అందులో కృష్ణవేణి ఆమె పిల్లలను ఉంచారు. అయితే ఇతను మియాపూర్ లో టిఫిన్ సెంటర్ ను ప్రారంభించి అందులో తన భార్య భాగ్యలక్ష్మి, ఉంపుడుగత్తె కృష్ణవేణి తో టిఫిన్ సెంటర్ ను నడిపించ సాగాడు. కొన్ని రోజుల క్రితం టిఫిన్ సెంటర్ ను కూడా వెంకటేశ్వర నగర్ కి మార్చాడు అనిల్ పరాయి స్త్రీ మోజులో పడిన అనిల్ భార్యను నిర్లక్ష్యం చేస్తుండడంతో అనిల్ భార్య భాగ్యలక్ష్మి కూడా అదే టిఫిన్ సెంటర్లో మాస్టర్ గా పనిచేస్తున్న మల్లేష్ తో అక్రమ సంబంధం ఏర్పరచుకుంది. అంతేకాకుండా అనిల్ కృష్ణవేణి కి అంబులెన్స్ లు, తన కొనుక్కున్నటువంటి ఇల్లు పై వాటా ఇస్తానని చెప్పడంతో అది జీర్ణించుకోలేని తన భార్య ఎలాగైనా తన భర్తని మట్టు పెట్టాలని నిర్ణయించుకుంది. తను అక్రమ సంబంధం ఏర్పరచుకున్న మల్లేష్ తో భర్తను మట్టు పెట్టడానికి పన్నింది పథకం పన్నింది. దీనికి సహాయంగా నరసింహ అలియాస్ నాని, నీరుడి నవీన్, పరారీ లో ఉన్న రాజు, గాజుల అనిల్ కుమార్ అనే వ్యక్తులతో కలిసి జూన్ 28న అనిల్ అనే వ్యక్తిని అతి దారుణంగా గుండెలో కత్తిధించి ఆపై గొంతు కోసి హత్య చేశారు. సీసీ కెమెరా ఆధారాలతో నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కి తరలించి న్యాయస్థానంలో హాజరు పరిచి జ్యూడియేషియల్ కస్టడీకి తీసుకున్నారు. హత్య కేసును ఛేదించిన జగద్గిరిగుట్ట పోలీసులను బాలనగర్ డిసిపి ఏసిపిలు అభినందించారు.

# ఇకనుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకం అమలు

■ పాఠశాలలకు అందించే గుడ్లు, చిక్కీల్లో నాణ్యత ఉండాలి

■ సమగ్ర శిక్షా ఎస్పీడీ మరియు ఎండీఎం డైరెక్టర్ బి.శ్రీనివాసరావు



**విజయవాడ పశ్చిమ జులై 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇకనుండి మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు అందించే గుడ్లు, చిక్కీలు నాణ్యత కూడినవి ఇవ్వాలని, పాడైనవి అందిస్తే తగు చర్యలు తీసుకోబడతాయని సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు మరియు మధ్యాహ్న భోజన పథకం



డైరెక్టర్ బి.శ్రీనివాసరావు సరఫరాదారులను ఉద్దేశిస్తూ అన్నారు. శుక్రవారం సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథక అధికారులు, గుడ్లు, చిక్కీల సరఫరాదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి ఆటంకం కలగకుండా గుడ్లు, చిక్కీలు అందించాలన్నారు. పెండింగ్ ఉన్న బిల్లులు అతి త్వరలో చెల్లిస్తామని తెలియజేశారు. గుడ్లు, చిక్కీలు సరఫరాలో నాణ్యత పరిశీలించడానికి 'క్వాలిటీ చెకింగ్ కమిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎండీఎం అడిషనల్ డైరెక్టర్ ఆర్.ఎస్.గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత"

- మన్ననూరు చింతలచెరువులో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన మంత్రులు, ఎమ్మెల్యేలు
- పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



**హైదరాబాద్/ఎల్బీనగర్,జూన్ 5 (వార్తాప్రభ):** పర్యావరణ పరిరక్షణపై మనందరం మేల్కోవలసిన బాధ్యత ఉందని, రానున్న భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించాలనే ఉద్దేశంతో పర్యావరణాన్ని కాపాడాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మన్ననూరు చింతల చెరువులో విద్యార్థులతో కలిసి మంత్రులు జూపల్లి కృష్ణారావు,దామోదర రాజనర్సింహ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లు కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హరితవనాలు ఎంతో అవసరమని,వనాలను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామని వివరించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 40 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి,వంశీకృష్ణ, వాకిటి శ్రీహరి, డా. రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు,పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్.ఎం. డోబ్రియల్, పర్యాటక పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హొలికేరి, పర్యాటక శాఖ డైరెక్టర్ ఇల త్రిపాఠి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, డీఎఫ్వో రోహిత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జగన్ తక్షణ కర్తవ్యం ఇదే.. కౌంటర్ ఇస్తేనే మనుగడ..!

**అమరావతి, జులై 05 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైసీపీ అధినేత జగన్ తక్షణం చేయాల్సిందేంటి? అధికారం పోయిందనే బాధ నుంచి దాదాపు బయట పడినా.. ఇంకా తమ వైపే ప్రజలు ఉన్నారని ఆయన చెబుతున్నారు. ఇంకా ఆ భ్రమలోనే ఉన్నారు. ఆయనకు 40 శాతం మంది ప్రజలు ఈ ఎన్నికల్లో ఓటు వేశారు. దీనిని ఎవరూ కాదనరు. అలాగని..ఇది స్థిరంగా ఉంటుందని ఆయన భావిస్తే పొరపాటే. ఎందుకంటే.. నాణేనికి రెండో వైపు నుంచి జగన్‌పై దాడి జరుగుతున్న విషయాన్ని ఆయన గుర్తించలేకపోతున్నారు. జగన్ పాలన అయినా.. ఆయన చిత్తు చిత్తుగా ఓడిపోయినా.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నట్టుగా ఆయన చచ్చిన పామే అయినా.. ఏపీ కూటమి ప్రభుత్వం మాత్రం ఆయనను వదిలి పెట్టడం లేదు. మరింత డ్యామేజీ చేసేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకు జరిగిన ఐదేళ్ల పాలన లోని లోపాలను ఎండగట్టేందుకు ప్రాధాన్యం ఇస్తోంది. అక్రమాలు జరిగాయంటూ.. తవ్వి తీసేందుకు కూడా రెడీ అయింది. ఇది ఎన్నికల కంటే కూడా.. జగన్‌కు ఇప్పుడు పెద్ద సవాల్.ఓడిపోయిన పార్టీ.. అధికారం కోల్పోయిన పార్టీ.. అన్న ఆలోచన ఆయనకు ఉంటుంది. కానీ, ప్రత్యర్థులకు ఉండదు. ఇదే రాజకీయం. దీనికే పదును పెంచుతోంది.. అధికార పార్టీ కూటమి. పవన్ నుంచి చంద్రబా బు వరకు.. మంత్రుల నుంచి నాయకుల వరకు కూడా.. జగన్ పాలనలోని లోపాలనే కాదు.. అక్రమాలు చేశారంటూ.. రోజుకో రూపంలో ఎండగడుతున్నారు. తద్వారా.. ఇప్పటి వరకు జగన్‌కు ఉన్న సింపతీ రాజకీయాలు మరింత దూరమయ్యే అవకాశం ఉంది.ఇదేసమయంలో సొంత సోదరి.. కాంగ్రెస్ పార్టీ పీసీసీ చీఫ్.. షర్మిల కూడా.. పొంచి ఉన్న ప్రత్యర్థేనన్న విషయాన్ని జగన్ మరిచిపోకూడదు. పార్టీ పుంజుకోవాలంటే.. వైసీపీని మరింత చిత్తు చేయాలన్న వ్యూ హంతోనే.. షర్మిల అడుగులు వేస్తున్నారు.

# జూలై 10 న కార్మికుల కోర్కెల దినాన్ని పాటించండి...

■ పి.హెచ్.సి/యు.పీ. హెచ్.సి కేంద్రాల్లో జరిగే ధర్నాలను జయప్రదం చేయండి.

■ ఎం.రేవతి కళ్యాణి,సెక్రటరీ,

■ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు

■ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ.



**జవహర్ నగర్,జూలై,05:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ పి. హెచ్.సి.లో జరిగిన తెలంగాణా ఆశా వర్కర్ల యూనియన్ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి సమావేశంలొ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది. గత పదేళ్ళుగా సాగించిన సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు మళ్ళీ ఉవ్విళ్ళూరుతున్నది. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే 4 లేబర్ కోడ్లను అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించింది. బొగ్గు బ్లాకుల వేలానికి పూనుకున్నది. ఈపిఎఫ్ సకాలంలో చెల్లించని యాజమాన్యాలకు విధించే జరిమానాను భారీగా తగ్గించింది. కార్పొరేట్ మతోన్మాదులను ప్రసన్నం చేసుకొని వారికి లాభాలు కట్టబెట్టేందుకు నిశ్చయంగా ఉంది. కేంద్ర బిజెపి విధానాలను నివారించి, కార్మిక హక్కులను కాపాడేందుకు దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని సిఐటియు అఖిల భారత కమిటీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా 2024 జూలై 10న "కార్మికుల కోర్కెల దినం" పాటించాలని పిలుపునిచ్చింది. అందులో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జూలై 10న పీ.హెచ్.సి, యూ.పీ.హెచ్.సి కేంద్రాల్లో జరిగే ధర్నాల్లో కార్మికవర్గమంతా పాల్గొనాలని సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేశారు. సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి, కె.ఉన్ని కృష్ణన్ మాట్లాడుతూ గత పదేళ్ళుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరించిన కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జాయింట్ ప్లాట్ఫారమ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (కార్మిక సంఘాల ఐక్య వేదిక), సంయుక్త కిసాన్ మోర్చా (రైతు సంఘాల ఐక్య వేదిక)ల అధ్వర్యంలో సమరశీల పోరాటాలు జరిగాయి. ఈ పోరాటాల పట్ల మోడీ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించింది. అనేకమందిపై కేసులు పెట్టి జైలుకు పంపింది. లాఠీఛార్జీ చేసింది. నిర్బంధాన్ని ప్రయోగించింది. అయినా కార్మిక, రైతాంగ పోరాటాలు తీవ్రంగానే జరిగాయి. ఈ పోరాటాల పరంపర సాగుతున్న నేపథ్యంలో 18వ లోక్సభకు ఎన్నికలు వచ్చాయి. గత పదేళ్ళ సమరశీల పోరాటాల ప్రభావం ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా పనిచేసింది. బిజెపి కూటమి ఎన్డీఎకి 400 ఎంపి స్థానాలు, బిజెపికి సింగిల్గా 370 ఎంపి స్థానాలు వస్తాయని మేక పోతు గాంభీర్యాన్ని ప్రదర్శించిన మోడీ ముఖం ఎన్నికల ఫలితాల తర్వాత చినబోయింది. స్వంత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోలేని స్థితికి దేశంలో బిజెపి దిగజారింది. ఎన్డిఎ కూటమికి టిడిపి, జెడియు మద్దతునివ్వడంతో దేశంలో సంకీర్ణ ప్రభుత్వం (ఎన్డిఎ) ఏర్పడింది. ఈ ఎన్నికల ఫలితాలు బిజెపి అప్రజాస్వామిక, మతోన్మాద- కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం రైతాంగాన్ని కలుపుకొని సాధారణ ప్రజలతో సాగించిన పోరాటాల విజయమే.ఎన్నికల్లో గెలిచిన ఎంపిలు పార్లమెంట్లో ప్రమాణస్వీకారం చేయకముందే మతోన్మాద కార్పొరేట్ శక్తులకు లాభాలు ఒడిసి పట్టేందుకు రంగంలోకి దిగారు. కార్మికుల ఈపిఎఫ్ బకాయిల చెల్లింపులో యాజమాన్యాలకు విధించే జరిమానాలను భారీగా తగ్గించారు. నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ (ఎన్ఎంపి) పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను లీజుకివ్వడం, అమ్మివేయడం, ప్రైవేటీకరణ చేయడం లాంటివి మరింత వేగవంతం చేస్తామని ప్రకటించారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బిజెపి ప్రభుత్వం బహిరంగ వేలం వేస్తున్నది. దుర్మార్గంగా కార్మికులను బలిచ్చే లేబర్ కోడ్లను అమలు చేస్తామని బహిరంగంగా ప్రకటించింది. కనీస వేతనం రూ.26,000/-ల అమలు, సమాన పనికి - సమాన వేతనం, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం హయ్యర్ పెన్షన్ చెల్లింపు, ఓపిఎస్ రద్దు, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తింపు వంటి అంశాలపై మాత్రం కేంద్ర బిజెపి ప్రభుత్వం నోరు మెదపడం లేదు. 2023 డిసెంబర్ 7న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన 6 గ్యారంటీలతో పాటు ఉద్యోగ, కార్మికులకు అనేక హామీలిచ్చారు. అధికారంలోకి వచ్చి 6 నెలలు గడిచినా ఇచ్చిన హామీల గురించిన ఊసే లేదు. కార్మిక సమస్యలపై కనీసం చర్చ కూడా చేయలేదు. ఈ కాలంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పారిశ్రామికవేత్తలు, ఐటి అధిపతులు, ఫార్మా యాజమాన్యాలతో పాటు మధ్యతరగతి పరిశ్రమల యజమానులు, పెద్ద పెద్ద కాంట్రాక్టర్లతో అనేకసార్లు సమావేశాలు జరిపారు. కానీ తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘాలకు 6 నెలలుగా కనీసం అపాయింట్మెంట్స్ కూడా ఇవ్వడం లేదు. ముఖ్యమంత్రి గారు కార్మిక సంఘాలతో సమావేశం కావాలని, కార్మిక సమస్యలు చర్చించాలని కార్మిక సంఘాలు చేస్తున్న డిమాండ్ను పట్టించుకోవడం లేదు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిజెపి బాటలోనే పయనిస్తున్నది. కార్మిక వ్యతిరేక విధానాలనే అవలంభిస్తున్నది. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గింది. 73. షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్లో పనిచేస్తున్నకార్మికులకు కొత్త జీఓలను విడుదల చేసింది. కానీ ఆ జీఓలలో ఒక్క పైసా కూడా వేతనం పెంచలేదు. మోడీ ప్రభుత్వంజారీచేసిన ఆదేశాలను ఆశా వర్కర్లకు నష్టదాయకమని, బిజెపి పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పరీక్షలనుపెట్టకుండా నిరాకరించాయి. మన రాష్ట్రంలో మాత్రం గత 15 నుండి 20 సం?లుగా పనిచేస్తున్న ఆశాలకు పరీక్షలునిర్వహిస్తామని నిర్ణయించడం అన్యాయం. ఐటి పరిశ్రమలకు 4 సంవత్సరాలు కార్మిక చట్టాల నుండి మినహాయింపుఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, వారు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జరిగే "కార్మికుల కోర్కెల దినం" జూలై 10న జరిగే ధర్నాల్లో జిల్లా కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి జయప్రద జిల్లా నాయకులు రాధా రాణి శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు రైల్వే పాసులు పునరుద్ధరించండి

- చిన్న పత్రికలకు కేంద్ర ప్రభుత్వ ప్రకటనలివ్వండి
- ఎంపీ పురంధ్రీశ్వరికి జర్నలిస్ట్ నేత నిమ్మరాజు వినతి





**విజయవాడ, జూలై 5 (వార్తాప్రభ)** : కరోనా కష్టకాలంలో రద్దయిన పాత్రికేయుల రైల్వే పాసుల పునరుద్ధరణకు కేంద్రంలో మీవంతుగా కృషి చేయాలని సీనియర్ పాత్రికేయుడు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి నిమ్మరాజు చలపతిరావు విజ్ఞప్తి చేశారు. రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలిగా లోక్‌సభలో ప్రమాణ స్వీకారం అనంతరం ఢిల్లీ నుంచి విజయవాడ వచ్చిన మాజీ కేంద్ర మంత్రి శ్రీమతి దగ్గుబాటి పురంధ్రీశ్వరిని శుక్రవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సర్వత్ర ఆదాయ వనరులు లేక ప్రస్తుతం చిన్న, మధ్య తరహా పత్రికలనేకం కొట్టుమిట్టాడుతున్నాయని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. చిన్న, మధ్య తరహా పత్రికల మనుగడ కోసం ముఖ్యమైన సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రకటనలు జారీ చేసేలా చూడాలని ఎంపీ పురంధ్రీశ్వరిని నిమ్మరాజు కోరారు.

# నూతన నేర చట్టాలపై ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం వర్క్ షాప్




**విజయవాడ,జూలై 5 (వార్తాప్రభ)** : దేశ న్యాయ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు నూతన నేర చట్టాలు దోహదపడతాయని విజయవాడ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం ఆధ్వర్యంలో నూతన నేర చట్టాలపై ఏపీఎస్ ఆర్టీసీ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ఒక రోజు వర్క్ షాప్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు నూతన నేర, న్యాయ చట్టాలైన భారతీయ న్యాయ సంహిత , భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం జూలై 1 వ తేదీ నుండి దేశ వ్యాప్తంగా అమలులోకి వచ్చాయన్నారు. ఈ చట్టాల్లో ముఖ్యంగా ఎఫ్ఐఆర్ భౌగోళిక పరిధిని విస్తృతం చేశారని అలాగే ఈ ఎఫ్ ఐ ఆర్ ను మొబైల్ ద్వారా కూడా నమోదు చేయవచ్చన్నారు. బాధితులకు 90 రోజుల్లోపు సత్వర న్యాయం అందేలా ఈ చట్టాలు దోహదపడతాయని తెలిపారు. కొత్త చట్టాల్లో ప్రభుత్వం మహిళలు, చిన్నారులపై నేరాలకు ప్రాధాన్యం ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్స్ అదనపు డైరెక్టర్ బి. రామకోటేశ్వరరావు మాట్లాడుతూ, నూతన చట్టాలు దేశంలోని నేర న్యాయ వ్యవస్థకు అత్యంత కీలకమని, చట్టాల ఆవశ్యకత గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.సమాచార, ప్రసార మాధ్యమాల ద్వారా, నూతన చట్టాలను ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకువెళ్లి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే నూతన చట్టాల్లోని వివిధ సెక్షన్లు, శిక్షలు గురించి ఆయన వివరించారు. ఈ సందర్భం గా నూతన నేర చట్టాలపై విజయవాడ పత్రికా సమాచార కార్యాలయం- పిఐబి రూపొందించిన సంక్షిప్త సమాచార ప్రత్యేక సంచికను ఆకాశవాణి విజయవాడ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎమ్. సోమేశ్వరరావు, ఆకాశవాణి ప్రాంతీయ విభాగాధిపతి శ్రీసాయి వెంపాటి తో కలిసి వారు విడుదల చేయడంతో పాటు ఆకాశవాణి సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆకాశవాణి విజయవాడ డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఎమ్. సోమేశ్వరరావు మాట్లాడుతూ ఆకాశవాణి సిబ్బందికి నూతన నేర చట్టాలపై అవగాహనా కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దూరదర్శన్ ప్రాంతీయ వార్తా విభాగాధిపతి డా.జి. కొండల రావు, ఆకాశవాణి, దూరదర్శన్ కార్యక్రమం విభాగాధిపతి బి. వెంకటేశ్వర్లు, పి.ఐ.బి. మీడియా & కమ్యూనికేషన్ అధికారి హెన్రీ రాజ్, గుంటూరు ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ రమేష్ చంద్ర, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి ఎస్. రాము, ఆకాశవాణి విజయవాడ కేంద్రం ప్రాంతీయ వార్తా విభాగంలో పనిచేసే 26 జిల్లాల పాత్రికేయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ జగదాంబ మహంకాళి గోల్కొండ బోనాల జాతరకు బీసీ నేత "భేరి" కి ఆహ్వానం



**హైదరాబాద్, జూలై 5 (వార్తాప్రభ)** : తెలంగాణ రాష్ట్రంలో ఆషాఢ బోనాలు వైభవంగా మొదలవుతున్నాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి మొదటి బోనం సమర్పణతో ఆషాఢ మాసం బోనాలు ప్రారంభమవుతాయని కమిటీ సభ్యులు అన్నారు. ఈ బోనాల మహోత్సవానికి బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ ను ఆలయ కమిటీ సభ్యులు బి లక్ష్మణ్ యాదవ్, మామిళ్ళ రవి యాదవ్, శివా యాదవ్, ఉపేందర్ చారి మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన తర్వాత లంగర్‌హౌస్ నుంచి బోనాల తొట్టెల ఊరేగింపు ప్రారంభమై గోల్కొండ బడాబజార్, ఛోటా బజార్ల మీదుగా కోటపై ఉన్న అమ్మవారికి ఆభరణాలను అందించడం, బోనాల సమర్పణ, తొట్టెల సమర్పణతో తొలి పూజ ముగుస్తుందని వారు అన్నారు. పట్టు వస్త్రాలు, బంగారు బోనం, తొట్టెల ఊరేగింపుతో లంగర్‌హౌస్ నుంచి బోనాల ఊరేగింపు ప్రారంభమవుతుందని అన్నారు. నెల రోజుల పాటు జరగనున్న బోనాలు పండుగ మొదటి పూజ అట్టహాసంగా సాగుతుందని అన్నారు. లంగర్ హౌస్ నుంచి గోల్కొండ వరకు జరిగె బోనాల ఊరేగింపులో జనం పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తరతరాల తెలంగాణ సాంస్కృతిక ఆధ్యాత్మిక అస్థిత్వానికి బోనాల పండుగ ప్రతీకగా నిలిచిందన్నారు. అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా కొనసాగుతూనే ఉండాలని, సకాలంలో వర్షాలు పడాలని పాడిపంటలు బాగుండాలని రైతన్నలు బాగుండాలని రాష్ట్రం సుభిక్షంగా, దేశవ్యాప్తంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండే విధంగా దీవించాలని అమ్మవారిని ప్రార్థిస్తానని అన్నారు. ఈ కార్యక్రమాలో ఆహ్వాన కమిటీ సభ్యులు బి లక్ష్మణ్ యాదవ్, బి వెంకటేష్ యాదవ్, మామిళ్ళ రవి యాదవ్, శివ యాదవ్, ఉపేందర్ చారి, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీరవల్లీ గ్రామంలో వేగంగా పరిశుభ్రత కార్యక్రమాలు : సర్పంచ్ పిల్లా అనితరామారావు



**హనుమాన్ జంక్షన్,జూలై 5 (వార్తాప్రభ)** : బాపులపాడు మండలం వీరవల్లీ గ్రామంలో సర్పంచ్ పిల్లా అనితరామావు అదేశాల ప్రకారం రోడ్లు, ఇళ్ల మధ్యలో పేరుకుపోయిన చెత్త చెదారం, పిచ్చి మొక్కలు తొలగింపు, డ్రైయిన్లు మరమ్మత్తులు కార్యక్రమం వేగంగా జరుగుతున్నాయి. తొలిరోజు కుమ్మరకాలనీ , రైల్వే గేటు ప్రాంతాల్లో బుల్డోజర్ , పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది కలిసి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ పిల్లా అనితరామారావు మాట్లాడూతూ సీజనల్ వ్యాధులు దృష్టి పెట్టుకుని గ్రామ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పేరుకు పోయిన చెత్తా చెదారం , డ్రైయిన్లు పూడికతీత పనులు పిచ్చి మొక్కలు తొలగింపు తో పాటు గ్రామ ప్రజల ఫిర్యాదు పరిష్కారం కార్యక్రమం చేపట్టామన్నారు. రెండు మూడు రోజుల్లో గ్రామం మొత్తం పరిశుభ్రత కార్యక్రమం పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈవో గూడవల్లి శ్యామలరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి:డా.మానికిరెడ్డి



**కాకినాడ,జూలై 5 (వార్తాప్రభ)** : సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీ మానికి రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.మానికిరెడ్డి సత్యనారాయణ అన్నారు.శుక్రవారం డా.మానికిరెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ ఈ కాలంలో వచ్చే డయేరియా,మలేరియా,చికెన్ గున్యా,వైరల్ ఫీవర్ నుండి బారిన పడకుండా జాగ్రత్త పడాలన్నారు.ఈ వ్యాధుల అందరూ అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ శుభ్రమైన కాచి వడపోచిన నీటిని తాగాలన్నారు.వీలైనంత మట్టుకు ప్రతి ఒక్కరు వేడి వేడి ఆహారాన్ని తీసుకోవాలని,పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని , మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి సూచించారు.అలాగే ఆరోగ్య సిబ్బంది సూచన మేరకుజాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# కూటమి ప్రభుత్వాన్ని జగన్ విమర్శించడం హాస్యాస్పదం



**కాకినాడ,జూలై 5 (వార్తాప్రభ)** : ఎన్నికల ఫలితాలు వెలువడిన నెల రోజుల తర్వాత బయటకు వచ్చిన వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఎన్డీయే ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని జనసేన నాయకులు డా.మల్లాడి రాజేంద్రప్రసాద్ అన్నారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సుమారు రూ.25 లక్షలు ఖర్చు పెట్టి ఈవీఎంలు ధ్వంసం చేసిన నేరగాడిని పరామర్శించడానికి ఆర్థిక నేరగాడు వెళ్ళడం సిగ్గుచేటని మల్లాడి దుయ్యబట్టారు. ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పి కనీసం ప్రతిపక్ష హోదాకు కూడా పనికి రావని తీర్పు ఇచ్చినా సిగ్గు లేకుండా ప్రజల పక్షాన ఉన్నట్టుగా బీరాలు పలుకుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వాన్ని విమర్శించడం తగదు అన్నారు.రాజ్యాంగ హక్కును కాలరాస్తు ఈవీఎంలను ధ్వంసం చేసిన వ్యక్తి మంచి వాడిని కితాబు ఇవ్వడం జగన్ మోహన్ రెడ్డికే చెల్లిందన్నారు.మొసలి కన్నీరు కార్చడం మానుకుని వైసీపీకి సంబంధించిన శాసన సభ్యులు,శాసన మండలి సభ్యులు పక్క పార్టీల వైపు చూడకుండా కాపాడుకోమని డా.మల్లాడి రాజేంద్రప్రసాద్ సలహా ఇచ్చారు.

# తాళ్లపాలెం సెక్టార్ లో ప్రీస్కూల్ విద్యపై అవగాహన



**మచిలీపట్నం,జూలై 5 (వార్తాప్రభ)** : అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ విద్య పై ప్రజలకు సంబంధిత శాఖ అధికారులు శుక్రవారం అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ బందరు ప్రాజెక్టు పరిధిలోని తాళ్లపాలెం సెక్టార్ లో పలు గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్ విధానాన్ని స్థానికులకు వివరించారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసు లోపు పిల్లలకు వారి తల్లిదండ్రులకు ఈ విషయమై సూపర్వైజర్ లక్ష్మి అవగాహన కల్పించారు. ప్రీస్కూల్ విద్యను మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమాల్లో అంగన్వాడీ కార్యకర్తలుతో పాటు తదితరులు పాల్గొన్నారు

# జల వనరుల శాఖలో లస్కర్ పోస్టులను భర్తీ చేయండి

- జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మలకు విజ్ఞప్తి చేసిన రాష్ట్ర టిడిపి రైతు సంఘాల నేతలు



**హనుమాన్ జంక్షన్,జూలై 5 (వార్తాప్రభ)** : జల వనరుల శాఖ మేజర్ ప్రాజెక్టులలో కాలువల మీద నీటి యాజమాన్యం సక్రమంగా జరగటానికి రైతులకు ఉపయోగపడే విధముగా ఖాళీగా ఉన్న లస్కర్ పోస్టులను భర్తీ చేయాలి అని రాష్ట్ర టిడిపి రైతు సంఘాల నేతలు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర ఈరోజు సాయంత్రం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు ను ఆయన పేషీలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... కాలువలలో తూటు కాడ తీయడానికి ఎన్డీయే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే షార్ట్ టెండర్లను పిలిచి పనులను అప్పజెప్పడం చాలా మంచి విషయము అని అలాగే మేజర్ ప్రాజెక్టులలో కాలువల మీద దిగువ స్థాయి ఉద్యోగులు అయిన లస్కర్ పోస్టులు ప్రస్తుతం ఖాళీగా ఉండటం వల్ల కాలువల మీద క్షేత్రస్థాయిలో నీటి యాజమాన్యంలో కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి అని రైతులకు ఉపయోగపడే విధముగా లస్కర్ పోస్టులను భర్తీ చేయాలని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలియజేశారు.ఆయన దీనిపై సానుకూలంగా స్పందించారని తెలియజేశారు.

# ప్రకృతి వైపరీత్యాలు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి



**అమలాపురం,జూలై 5 (వార్తాప్రభ)** : గోదావరి నది వరదలు,తుఫాన్లు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సర్వ సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో వరదలు తుఫాన్లుకు సంబంధించిన ముందస్తు చర్యలు, ముంపు బాధితుల సహాయక చర్యల సన్నద్ధతపై జిల్లాస్థాయి అధికారులతో క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 18 మండలాల్లో 105 గ్రామాలు వరదలు ప్రభావానికి గురి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సిపిఓ, వాతావరణ శాఖ, ఇరిగేషన్ అధికారుల ద్వారా వాతావరణ హెచ్చరికలు గోదావరి నది పరివాహక స్థితిగతులను రోజువారి నివేదిక ద్వారా పరివేక్షించాలన్నారు. గోదావరి నది ధవలేశ్వరం బ్యారేజ్ వద్ద 13.75 అడుగుల స్థాయికి వరద ప్రవహిస్తే కోనసీమ జిల్లాలో ఆ ప్రభావం తప్పనిసరిగా ఉంటుందని కావున సహాయక చర్యలకు యంత్రాంగం హెచ్చరికల ఆధారంగా ఉపక్రమించాలని సూచించారు. ముందుగా పల్లపు ప్రాంతాలు లంక గ్రామాలుపై వరదలు ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఆ దిశగా ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎక్కడ ఆస్తి ప్రాణ నష్టాలకు తావులేకుండా వ్యవహరించాలని సూచించారు. ఆర్డీవోలు కూడా తమ పరిధిలోని వరద ప్రభావిత గ్రామాలలో ముందస్తుగా పునరావాస కేంద్రాలు అన్ని కనీస వసతులతో వరదల్ని ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని సూచించారు. వరద ప్రభావిత గ్రామాలను మ్యాపింగ్ చేసుకోవడం ద్వారా సహాయక చర్యలకు సులభతరంగా ఉంటుందన్నారు. జలవనుల శాఖ అధికారులు ఇసుక బస్తాలను సిద్ధం చేసుకుంటూ ఏటిగట్ల పటిష్టతపై దృష్టి పెట్టాలని సూచించారు. డ్రైనేజీ శాఖ అధికారులు ఇటీవల మంజూరైన 3.81 కోట్లతో డ్రైనేజీలలో పూడికతీతపై దృష్టి సారించాలన్నారు. మత్స్య శాఖ అధికారులు ఈతగాళ్లను, అవసరమైన పడవలను సిద్ధం చేయాలన్నారు. పౌరసరఫరాల అధికారులు ముందుగానే వరద ప్రభావిత గ్రామాలలో ఎంఎల్ఎస్ పాయింట్లు వద్ద బఫర్ స్టాకులు నిత్యవసరాలు ఉంచాలని అలాగే కిరోసిన్ కూడా సిద్ధం చేయాలని ఆదేశించారు. రహదారులు భవనాలు శాఖ అధికారులు పవర్ రంపాలు, జెసిబిలు రోడ్ల క్లియరెన్స్ కొరకు సిద్ధం చేసుకోవాలన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు పశువులను పల్లపు ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు పశుగ్రాసం సరఫరా చర్యలు చేపట్టాలన్నారు. అగ్నిమాపక విపత్తుల స్పందన శాఖ విభాగం వారు ఎన్ డి ఆర్ ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య విభాగం అధికారులు ట్యాంకర్ల ద్వారా మరియు టిన్నులు వాటర్ ప్యాకెట్లు ద్వారా సురక్షిత త్రాగు నీరు సరఫరా చేయాలన్నారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అవసరమైన చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పల్లపు ప్రాంతాలలో విద్యుత్ ఘాతానికి ప్రజలు గురికాకుండా ముందుగానే విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయాలని గృహ అవసరాలకు మాత్రం తప్పనిసరిగా నిరంత రాయంగా సరఫరా అందించేందుకు ప్రయత్నించాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి గ్రామాలలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేసి వరదల హెచ్చరికలకు అనుగుణంగా ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షితంగా వరదల నుండి బయటపడేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ విభాగం గారు కమ్యూనిటీ సభ్యుల ద్వారా ప్రజల్లో వరదలను ఎదుర్కొనే అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ సౌందర్యం ఏర్పాటుకు కృషి చేస్తా : ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ,జూలై 5 (వార్తాప్రభ)** : హైస్కూల్ ప్లస్ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం ఏర్పాటుకు కృషి చేస్తామని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం మోపిదేవి జడ్పీ హైస్కూలులో స్టూడెం టి.వి. కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైస్కూల్ ప్లస్ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పిస్తే సత్ఫలితాలు వస్తాయని, ఈ అంశంపై ఇటీవల నియోజకవర్గ సమీక్షలో జిల్లా కలెక్టరుతో చర్చించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హైస్కూల్ ప్లస్ విద్యార్థులకు ప్రయోజనం కలిగించే ఈ అంశాన్ని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపుతామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన ఉచిత విద్యతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు మంచి స్థాయికి చేరుకోవాలని బుద్ధప్రసాద్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రావి ప్రభుదాస్, వైస్ ఎంపీపీ నడకుదుటి జనని కుమారి, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, తహసీల్దార్ శ్రీవిద్య, ఎంఈఓ దుర్గా సాగర్, ఇంచార్జి ఎంపీడీఓ రామలింగేశ్వరరావు, హెచ్ఎం జయంతి, ఇంచార్జి ఎంపీడీఓ రామలింగేశ్వరరావు, ఎంపీటీసీ కొమ్ము పవన్, సర్పంచ్ నందిగం మేరీరాణి, ఉప సర్పంచ్ కోనేరు సుందర్ సింగ్ పాల్గొన్నారు.ఇదే విధంగా చల్లపల్లి గురుకుల పాఠశాల , మోపిదేవి మండలం కోసూరువారిపాలెం విద్యాసంస్థల్లో కిట్ల పంపిణీ జరిగింది.

# కురువలపై దాడిని ఖండించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కురబ శివన్న

- దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి...
- లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తాం..



**నందవరం,జూలై 5 (వార్తాప్రభ)** : కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ నందవరం మండల పరిధిలోని జోహరాపురం గ్రామంలో మాదాసి కురువ సామాజిక వర్గం వారిపై అకారణగా దాడి చేసిన అగ్రవర్ణాల నిందితులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి అని ఆంధ్రప్రదేశ్ మదాసి, కురువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కురువ శివన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాదాసి కురువ సంఘం నాయకులు మాట్లాడుతూ జోహరాపురం కురువలపై దాడి చేసిన అగ్రవర్ణాల వారు దారుణంగా తమ పొలలను అక్రమించుకోవాలని ఉద్దేశంతో మదాసి కురువులకు చెందిన కురువ మల్లేష్, కురువ నాగేంద్ర,కురువ పరమేష్ , కురువ సరస్వతమ్మ, పెద్ద రాములమ్మ ,మరి కొంతమంది కురువ సామాజిక వ్యక్తులపై అగ్రవర్ణానికి చెందిన వ్యక్తులు కత్తులు,కొడవళ్లు, రాడ్లు, కర్రలతో దాడి తీవ్రంగా గాయపరిచారని ఇందులో కొంతమందికి ప్రాణాపాయం ఉంది . అకారణంగా కురువ లపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా కురువ సంఘాల అన్ని ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, శివ, హనుమన్న, శంకరప్ప , మొదలగు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కాలేజీలకు జాతీయస్థాయిలో అవుట్ స్టాండింగ్ డిగ్రీ కాలేజ్ విత్ బెస్ట్ ప్లేస్మెంట్స్ అవార్డు




**కాకినాడ,జూలై 5 (వార్తాప్రభ)** : ఎలైట్స్ సంస్థ వారు వరల్డ్ ఎడ్యుకేషన్ సమ్మిట్-2024ని ఈనెల జూలై 4, 5 తేదీలలో ఢిల్లీలో వివంత తాజ్ హోటల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల ప్రముఖులు, విద్యావేత్తలు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సంజీవ్ కుమార్, సెక్రటరీ, స్కూల్ ఎడ్యుకేషన్, మినిస్ట్రీ ఆఫ్ హెచ్.ఆర్.డి., గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, షన్ముగ్ సుందరం, ప్రిన్సిపాల్ సెక్రటరీ, గవర్నమెంట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ విచ్చేసారు.ఎలైట్ సంస్థ వారు వరల్డ్ ఎడ్యుకేషన్ సమ్మిట్ 2024లో పాల్గొన్న వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన విద్యాసంస్థలలో కేటగిరీ ప్రకారం ఉత్తమ విద్యావిధానం అవలంభిస్తూ, అధునాతన రీతిలో పాఠ్యాశాల బోధనను, నాణ్యత గలిగిన విద్యాసంస్థలకు అవార్డ్స్ ప్రదానం జరిగింది. ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ సుగుణ రెడ్డికి 'అవుట్ స్టాండింగ్ డిగ్రీ కాలేజ్ విత్ బెస్ట్ ప్లేస్మెంట్స్ అవార్డు' ప్రదానం జరిగింది. ఈ సందర్భముగా ముఖ్య అతిథి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కాలేజీలో ఒక్క ఆంధ్రరాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఏ డిగ్రీ కాలేజ్కి లేనివిధంగా ఒకే విద్యాసంవత్సరంలో డిగ్రీ స్థాయిలో 10,758 పైగా ఉద్యోగాలు అందించి జాతీయ రికార్డు నెలకొల్పింది. అంతేకాకుండా డిగ్రీస్థాయిలో వేలసంఖ్యలో ఉద్యోగాలు ఇవ్వడం అనేది సాధారణ విషయం కాదని, ఆధునాతన కోర్సులైన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్ వంటి కోర్సుల ద్వారా కెరియర్ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, వేలసంఖ్యలో ఉద్యోగాలు అందిస్తున్న ఆదిత్య డిగ్రీ కాలేజీలను సంజీవ్ కుమార్ కొనియాడారు.ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డా.ఎన్. శేషారెడ్డి అవుట్‌డింగ్ డిగ్రీ కాలేజ్ విత్ బెస్ట్ ప్లేస్మెంట్స్ అవార్డు అందుకున్న ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా. సుగుణ రెడ్డిని, ఆదిత్య డిగ్రీ & పిజీ కాలేజెస్ అకడమిక్ డైరెక్టర్ డా. బి.యి.వి.ఎల్. నాయుడు, అధ్యాపక బృందానికి, విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. డిగ్రీ పూర్తి కాగానే ఒక చేతిలో డిగ్రీ పట్టా, మరియొక చేతిలో 3, 4 ఉద్యోగాలు అందించడమే ఆదిత్య డిగ్రీ కాలేజీల ప్రధాన లక్ష్యం అని తెలియజేసారు.

# గుడివాడ అభివృద్ధిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో " ఐ లవ్ గుడివాడ " కాన్సెప్ట్ : ఎంఎల్ఏ వెనిగండ్ల రాము





గుడివాడ,జూలై 5 (వార్తాప్రభ) : "ఐ లవ్ గుడివాడ"కాన్సెప్ట్ ద్వారా..

మన ఊరిని క్లీన్ అండ్ గ్రీన్ గుడివాడగా అభివృద్ధి చేసుకుందాం అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో అనేక సంస్థలు.. గుడివాడలో తమ బ్రాంచ్ లను ఏర్పాటు చేసేందుకు ముందుకు రానున్నాయి ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో గుడివాడలో క్రియాశీలకంగా ఉన్న స్వచ్ఛంద, సేవా సంస్థల ప్రతినిధులతో తన కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమావేశమయ్యారు. ప్రధానంగా క్లీన్ అండ్ గ్రీన్ గుడివాడగా అభివృద్ధి చేసుకొనేందుకు "ఐ లవ్ గుడివాడ" కాన్సెప్ట్ ద్వారా.. వివిధ సంస్థల నుండి ఎమ్మెల్యే రాము సూచనలు కోరడం జరిగింది. ఈ క్రమంలో రోడ్లపై పరిశుభ్రత.. పచ్చదనం పెంపొందించేలా తీసుకోవాల్సిన చర్యలపై.. సంస్థల ప్రతినిధులు పలు సలహాలు ఇచ్చారు. ఇందులో భాగంగా గుడివాడను ప్రాంతాలవారీగా దత్తత తీసుకొని పరిసరాల పరిశుభ్రతకు కృషి చేస్తామంటూ పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చారు. ఆగస్టు 15వ తేదీన పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించేందుకు వివిధ సంస్థల సభ్యులు సమావేశంలో తీర్మానించారు. బాగా పని చేసిన స్వచ్ఛంద సంస్థలకు ప్రతి ఏటా 5లక్షలు, 3లక్షలు, 2లక్షలు చొప్పున తమ వ్యక్తిగతంగా ప్రోత్సాహక బహుమతులు అందిస్తానని ఎమ్మెల్యే రాము ప్రకటించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, బిజెపి ఇంచార్జ్ దావులూరి సురేంద్రబాబు, లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ, లయన్స్ క్లబ్ ప్రగతి, రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ, భారత్ వికాస్ పరిషత్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, గుడివాడ ఎన్టీఆర్ వాకర్స్ క్లబ్, గుడివాడ వాకర్స్ అసోసియేషన్, మహిళ వాకర్స్ అసోసియేషన్, వాసవి క్లబ్ గుడివాడ, సేవా భారతి, అజాద్ హింద్ బోర్డు, వాసవి ఇంటర్నేషనల్ పరివార్, ద్వారక సాయి సేవ సంస్థ, వాసవి కపుల్స్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# టిడ్కో కాలనీ అభివృద్ధికి నిధులివ్వండి..

● మున్సిపల్ కమీషనర్‌కు టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ వినతి పత్రం..



**గుడివాడ,జూలై 5 (వార్తాప్రభ) :** సుమారు 800 కోట్లతో టిడ్కో కాలనీ లో 8900 అపార్ట్‌మెంట్స్ నిర్మించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం మౌలిక వసతులకు 50 కోట్లు కూడా కేటాయించక పోవటం పట్ల టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ కార్యదర్శి బసవ అరుణ మునిసిపల్ కమీషనర్ బలసుబ్రమణ్యం ను కలిసి తమ నిరసన వ్యక్తం చేశారు. 158 సి బ్లాక్ డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్లు 6400 మందికి ఒకొరికి 3 లక్షల 60 వేలు బాంక్ వడ్డీ తో కలిపి 9 లక్షలు అయ్యిందని దాన్ని 4 వేలు నెలకు చొప్పున 20 సంవత్సరాలు చెల్లించాలని, 1000 మంది బి 30బ్లాక్ లలో వారికి ఒక్కొకరికి 3 లక్షల 20 వేలు అసలు వడ్డీ తో కలిపి 7.5 లక్షలు చెల్లించాలని 20 సంవత్సరాల్లో నెలకు 3200 చోప్పున చెల్లించాలని. ఏ బ్లాక్40 లలో వారు 1500 వందల మందికి ఉచితంగా 500 కట్టించుకొని ఇచ్చారని.. మొత్తం 8900 లబ్దిదారుల్లో 2000 వేల మంది ఇప్పటికే కాపురాలు వుంటున్నారని కమీషనర్ కి తెలిపారు. వీరికి ప్రభుత్వం కనీసం స్కూల్, హాస్పిటల్, 1000 మంది పట్టే స్కిల్ డవలపమెంట్ సెంటర్ కం కళ్యాణమంటపం గానీ, పిల్లలు ఆడుకునే పార్కులు గానీ మొక్కలు నాటడం గానీ సెల్ సిగ్నల్స్ కు టవర్ గానీ ఉప్పునీటి బోర్లు కానీ పోలీస్టేషన్ గానీ.. తదితర ఏ వక్క సౌకర్యం కూడా లేదని వెంటనే యుద్ధ ప్రతిపదికన నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేసారు. దీనికి సానుకూలంగా స్పందించిన కమీషనర్ వెంటనే ఎస్టిమేషన్ లను వేయించి పైకి పంపిస్తామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు సయ్యద్ గౌస్, అధ్యక్షురాలు ఆర్.సంగమ్మ, సహాయ కార్యదర్శి ఎండి గౌస్, దుర్గ అప్పలనాయుడు, సయ్యద్ నూరీన్నిసా తదితరులు పాల్గొన్నారు.

# బేవరేజెస్ ఎండీ వాసుదేవరెడ్డిపై సీఐడీ సిట్‌కు ఫిర్యాదు

● బేవరేజెస్ గోడౌన్ కాంట్రాక్టులో అవినీతి బాగోతం ● నిబంధనలు తుంగలో తొక్కి గోడౌన్ కాంట్రాక్ట్ కట్టబెట్టారు ● ఎండీ వాసుదేవరెడ్డి, కొడాలి, అప్పటి జేసీ మాధవీలత రెడ్డి బాధ్యులు ● పూర్తి ఆధారాలతో సిట్‌కు అందజేశా ● బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ కాంట్రాక్టర్ దుగ్గిరాల ప్రభాకర్ వెల్లడి



**గుడివాడ,జూలై 5 (వార్తాప్రభ) :** బేవరేజెస్ గోడౌన్ కాంట్రాక్టు విషయంలో తన తల్లి సీతామహాలక్ష్మిని వైసీపీ ప్రభుత్వంలో ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని, అతని అనుచరులు బెదిరించి అనుచిత వ్యాఖ్యలు చేశార ని, దీంతో ఆమె మనస్తాపంతో మృతి చెందారని బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ కాంట్రాక్టర్ దుగ్గిరాల ప్రభాకర్ ఆరోపించారు. గుడివాడ ఆటోనగర్‌లో గురువారం ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు. బేవరేజెస్ గోడౌన్ విషయంలో అప్పటి ఎండీ వాసుదేవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని, నాటి జేసీ మాధవిలతారెడ్డి చేసిన అవినీతిపై సిట్‌కు ఫిర్యాదు చేశానన్నారు. బహిరంగ టెండర్ ద్వారా చదరపు అడుగు కేవలం రూ.4లకు బేవరేజెస్ గోడౌన్ కాంట్రాక్టును తన తల్లి దక్కించుకున్నారన్నారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంట్రాక్టు కాలపరిమితి కాకుండానే గోడౌన్‌ను అక్రమంగా తరలించారన్నారు. పద్మారెడ్డి అనే వ్యక్తికి లబ్ధి చేకూర్చేందుకు వాసుదేవరెడ్డి ప్రయత్నించారన్నారు. ఇదేమని ప్రశ్నిస్తే వాసుదేవరెడ్డి తన తల్లిని, తనను తీవ్రంగా దుర్భ లాషలాడారన్నారు. అప్పట్లో ఎమ్మెల్యే కొడాలి నాని, అతని అనుచరుడు దుక్కిపాటి శశిభూషణ్ తనను ఫోన్‌లో బెదిరించారన్నారు. తనను, తన కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేసేలా ఎమ్మెల్యే నాని, అనుచరులతో గోడౌన్‌లోని లిక్కర్ కేసులను పగులకొట్టి తగులబెట్టారని ఆరోపించారు. నందిపాటి పద్మారెడ్డికి చెందిన నందివాడ మండలం జొన్నపాడులోని శ్రీవంశీరామ్ ఎంటర్‌ప్రైజెసకు గోడౌన్ కాంట్రాక్టును దక్కేలా చేశారన్నారు. పద్మారెడ్డికి బేవరేజ్‌స్ కార్పొరేషన్ ప్రతినెలా రూ.1.20 లక్షలు అదనంగా చెల్లించిందన్నారు. మొత్తం వ్యవహారంలో పద్మారెడ్డితో పాటు అతని అల్లుడు ఐఆర్ఎస్ కర్రి రామ్‌గోపాల్‌రెడ్డి కూడా భాగస్వామ్యుడని, కార్పొరేషన్ సొమ్మును ఇష్టానుసారంగా దోచేశారన్నారు. లక్షలాది రూపాయల కుంభకోణాన్ని పూర్తి ఆధారాలతో సిట్‌కు అందజేశానని దుగ్గిరాల ప్రభాకర్ వివరించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆన్లైన్ అడ్మిషన్లు ప్రారంభం




**మైలవరం,జూలై 5 (వార్తాప్రభ) :** స్థానిక డా.లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరమునకు ఆన్లైన్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇళ్ళ రవి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఉపాధి కల్పించే కోర్సులు కళాశాలలో ఉన్నాయని తెలియజేశారు.ప్రిన్సిపాల్ ఛాంబర్ లో అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో అడ్మిషన్ బ్రౌచర్ విడుదల చేశారు. కళాశాల నందు బి.ఏ హానర్స్ ఎకనామిక్స్ బికాం కంప్యూటర్ అప్లికేషన్స్ , బి.బి.ఏ. హానర్స్ లాజిస్టిక్స్, బి. ఎస్. సి. ఆనర్స్ బోటనీ, బి. ఎస్. సి. కెమిస్ట్రీ, బి. ఎస్. సి. కంప్యూటర్ సైన్స్, బి. ఎస్. సి. డేటా సైన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. తమ కళాశాలలో డిజిటల్ లైబ్రరీ ఎన్ఎస్ఎస్, ఎన్.సి.సి, యూత్ రెడ్ క్రాస్, డిజిటల్ ఆడిటోరియం,జె కె సి , ప్లేస్మెంట్ సెల్, ఓపెన్ జిమ్,స్మార్ట్ క్లాస్ రూమ్స్, కెరియర్ గైడెన్స్ సెల్ వంటి సదుపాయం తో పాటు అతి తక్కువ ఫీజులు, స్కాలర్షిప్స్ సౌకర్యం ఉందన్నారు. కళాశాలలో ఆన్లైన్ సౌకర్యం కూడా ఉండనీ,ఈ అవకాశాన్ని ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రంగారావు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు. మరిన్ని వివరాల కై 08659-299992 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి సహకరించండి

**కాకినాడ,జూలై 5 (వార్తాప్రభ) :** గత వైసిపి ప్రభుత్వం నిర్వాకం వల్ల వైద్యరంగం పూర్తిగా కుదిలైందని, దీన్ని అధిగమించి పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయాలని కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం ఆయన అమరావతిలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# నకిలీ హాల్‌మార్క్ ఆభరణాలు స్వాధీనం

● బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వెల్లడి



**విజయవాడ,జూలై 5 (వార్తాప్రభ) :** బిఐఎస్ విజయవాడ బ్రాంచ్ ఆఫీస్ వివిధ ప్రదేశాల్లో విజయవంతంగా దాడులు నిర్వహించి, నకిలీ హాల్‌మార్క్ ఆభరణాలు స్వాధీనం చేసుకుంది. శ్రీ సుదర్శన్ అస్సేయింగ్ అండ్ హాల్‌మార్కింగ్ సెంటర్, సిరిపురి హాల్‌మార్కింగ్ సెంటర్, తాడిపత్రిలో నకిలీ ఆభరణాలను తనిఖీల్లో గుర్తించారు. శ్రీ సుదర్శన్ అస్సేయింగ్ అండ్ హాల్ మార్కింగ్ సెంటర్ ప్రొప్రైటర్ మాలేపాటి సుదర్శన్ బాబు, తాడిపత్రి, అనంతపురం (జిల్లా), ఆంధ్రప్రదేశ్, షేక్ మహమ్మద్ అల్తాఫ్, ప్రొప్రయిటర్, సిరిపురి హాల్‌మార్కింగ్ సెంటర్, తాడిపత్రి, అనంతపురం చెల్లుబాటు అయ్యే బిఐఎస్ లైసెన్స్ లేని బంగారు ఆభరణాలు, ఇది బిఐఎస్ చట్టం, 2016లోని సెక్షన్ 14 మరియు సెక్షన్ 15 ఉల్లంఘనగా గుర్తించారు. రెండు బృందాలుగా ఈ దాడులు నిర్వహించారు. టీమ్ 1లో రమాకాంత్ సాగర్ ఎం, జాయింట్ డైరెక్టర్, దరూరు అఖిల్, డిప్యూటీ డైరెక్టర్. టీమ్ 2లో కె సాయి కౌశిక్, డిప్యూటీ డైరెక్టర్, డి వివేక్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ వున్నారు. బిఐఎస్ విజయవాడకు అందిన ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించి విచారణ చేయగా శ్రీ సుదర్శన్ అస్సేయింగ్ అండ్ హాల్‌మార్కింగ్ సెంటర్, సిరిపురి హాల్‌మార్కింగ్ సెంటర్‌లో బంగారు ఆభరణాలను పరీక్షించి మార్కింగ్ చేస్తున్నట్లు తెలిసింది. ఈ దాడిలో నకిలీ ఆభరణాలు, ఆభరణాల మార్కింగ్‌కు ఉపయోగించే యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇంకా బిఐఎస్ చట్టం 2016లోని సెక్షన్ 14 మరియు సెక్షన్ 15లను ఉల్లంఘించినందుకు సంబంధిత సిబ్బందిపై చట్టపరమైన చర్యలు చేపట్టారు.

# సాయం కోసం పవన్ కల్యాణ్ దగ్గరకు సమంత..?



వార్తాప్రభ సినిమా..

హీరోయిన్ సమంత క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. 'ఏమాయ చేశావే" సినిమాతో హీరోయిన్‌గా పరిచియం అయిన సమంత.. మహేష్ బాబుతో నటించిన "దూకుడు" సినిమాతో స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. ముఖ్యంగా తెలుగులో స్టార్ హీరోలందరితో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తరువాత తమిళ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన సమంత అక్కడ కూడా తాను ఏంటో నిరూపించుకుంది. టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన సమంత .. హీరో నాగచైతన్యను ప్రేమించి పెళ్లాడింది. కొన్నాళ్లు బాగానే సాగిన వీరి కాపురంలో అభిప్రాయభేదాలు తలెత్తడంతో ఈ జంట విడాకులు తీసుకున్నారు. విడాకులు తీసుకున్న తరువాత ఇద్దరూ కూడా తమ తమ జీవితాల్లో బిజీగా మారిపోయారు. విడాకులు తరవాత సమంతను ఆరోగ్య సమస్యతు వెంటాడాయి. కొంతకాలంగా మయసైటీస్ అనే వ్యాధితో సమంత బాధపడుతున్నారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. దీంతో కొంతకాలం సినిమాలకు దూరం ఉన్నారు. విజయ్ దేవరకొండతో కలిసి నటించిన 'ఖుషి' సినిమా తరువాత సమంత ప్రేక్షకుల ముందుకు వచ్చింది లేదు. ఇటీవలే వరుస సినిమాలకు గ్రీన్ సిగ్రల్ ఇస్తోంది. "హనీ, బన్నీ" అనే బాలీవుడ్ వెబ్ సిరీస్‌లో సమంత హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ వెబ్ సిరీస్‌లో వరుణ్ ధావన్ హీరోగా నటిస్తున్నాడు. దీంతో పాటు మరో రెండు సినిమాలకు సమంత ఓకే చెప్పింది. ఇదిలా ఉంటే సమంత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో భేటీ కానున్నారని తెలుస్తోంది. ఓ విషయంలో సాయం కోసం సమంత పవన్‌ను కలవనున్నారని సమాచారం. సమంతకు ప్రకృతి అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పచ్చని పోలాలు, చెట్ల మధ్య అమ్మడు ఎంజాయ్ చేస్తున్న వీడియోలు, ఫొటోలు చాలానే వైరల్ అయ్యాయి. చెట్లు నరకకుండా కాపాడుకోవడానికి ప్రజల్లో అవగాహన కల్పించడానికి పవన్ సాయం తీసుకోబోతుందట సమంత. అంతేకాకుండా ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించడం, సరైన డైట్ ఫాలో అయ్యేలా ప్రజల దగ్గరకు వెళ్లి సూచనలు చెప్పడానికి సమంత రెడీ అవుతోందని తెలుస్తోంది. అలాగే తన మాదిరిగా మయోసైటీస్ లాంటి వ్యాధి బారిన పడకుండా సరికొత్త పద్ధతిని పరిచియం చేసి ప్రజలకు అవగాహన కల్పించడానికి సమంత సిద్ధమవుతోందని తెలుస్తోంది. దీని కోసమే పవన్‌తో సమంత భేటీ కానుంది. పవన్ కూడా సమంతకు అపాయింట్మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# అప్పటి నుంచి ఆమెతో నాకు శారీరక సంబంధం లేదు - హీరో రాజ్ తరుణ్



టాలీవుడ్ యంగ్ హీరో రాజ్ తరుణ్‌పై లైంగిక ఆరోపణలు వినిపించాయి. లావణ్య అనే యువతి రాజ్ తరుణ్‌పై లైంగిక ఆరోపణలు చేయడం జరిగింది. హీరో రాజ్ తరుణ్ తనని మోసం చేశాడంటూ లావణ్య పోలీస్ స్టేషన్ మెట్టులెక్కింది. అంతేకాకుండా రాజ్ తరుణ్‌తో 11 ఏళ్ల నుంచి రిలేషన్ ఉన్నానని మధ్యలో ఓ హీరోయిన్ రావడంతో ఆమెతో ఎఫైర్ పెట్టుకుని వెళ్లిపోయాడని చెప్పుకొచ్చింది. ఆమె అక్కడితో ఆగకుండా తామిద్దరం గుడిలో పెళ్లి కూడా చేసుకున్నామని చెప్పి పెద్ద షాక్ ఇచ్చింది. రాజ్ తరుణ్ నా ప్రపంచం, నాకు కావాలి న్యాయం చేయాలంటూ నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే దీనిపై రాజ్ తరుణ్ ఫ్రెండ్స్ తనని కేసు వెనక్కి తీసుకోవాలని లేకుంటే చంపేస్తామంటూ బెదిరిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఇంతకు ముందు డ్రగ్స్ కేసులో కావాలనే ఇరికించారని కానీ రాజ్ తరుణ్ ఎలాంటి సాయం చేయలేదని తనను మోసం చేశాడని చెప్పుకొచ్చింది. లావణ్య చేసిన ఆరోపణలపై తాజాగా రాజ్ తరుణ్ స్పందించారు. నేను ఒకప్పుడు లావణ్యతో రిలేషన్‌తో ఉన్న మాట వాస్తవమేనని రాజ్ తరుణ్ చెప్పుకొచ్చాడు. అయితే 2016-17 తర్వాత ఆమెతో తనకు ఎటువంటి శారీరక సంబంధం లేదని రాజ్ తరుణ్ క్లారిటీ ఇచ్చారు. ఆమె వ్యక్తిత్వం మంచిది కాదనే దూరంగా ఉన్నానని, ఇండస్ట్రీలో ఉన్న నాకున్న పరువు పోతుందనే ఇన్నాళ్లు తాను సైలెంట్‌గా ఉన్నానని రాజ్ తరుణ్ తెలిపారు. ఇండస్ట్రీలో కష్టపడి ఈ స్థాయికి వచ్చానని.. ఆమె ప్రతి విషయానికి బెదిరించేదని.. అందుకే లావణ్య నుంచి దూరంగా ఉంటున్నానని రాజ్ తరుణ్ క్లారిటీ ఇచ్చారు.

## రేపు గుడివాడలో కృష్ణా జిల్లా అండర్ -19 చెస్ పోటీలు

**గుడివాడ,జూలై 5 (వార్తాప్రభ) :** స్థానిక త్రివేణి స్కూల్లో ఈనెల 7వ తేదీన కృష్ణా జిల్లా అండర్ -19 చెస్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి ఎన్ ఎం ఫణికుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్లో సెలెక్ట్ అయిన బాలురీలో నలుగురిని.. బాలికల్లో నలుగురిని కృష్ణా జిల్లా తరపున నంద్యాలలో ఈనెల 18, 19వ తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామన్నారు. శనివారం సాయంత్రం 6 గంటల్లోగా ఏపీ చెస్ వెబ్‌సైట్‌లో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9700775220, 9247153387 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

# అల్లూరి సీతారామరాజు 127వ జయంతి



**గుడివాడ,జూలై 5 (వార్తాప్రభ) :** గురువారం గుడివాడ మండలం, చౌటపల్లి గ్రామము నందు గల శాఖా గ్రంధాలయం నందు అల్లూరి 127 వ జయంతి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ నిర్వహకుడు జీ రత్నచంద్ర పూలమాల వేసి నివాళీ అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, పాఠకులకు అల్లూరి గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ అల్లూరి 1897 జూలై 4 న జన్మించారు అని, అతను స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక మహోజ్వల శక్తి అని, స్వాతంత్ర్య చరిత్రలో ఈయన ఒక ప్రత్యేక అధ్యాయం అని పేర్కొన్నారు. సాయుధ పోరాటంతోనే స్వతంత్రం సిద్ధిస్తుంది అని నమ్మి దాని కొరకే తన ప్రాణాలు అర్పించిన మహనీయుడు అని కొనియాడారు. కేవలం 27 సంవత్సరాల వయసులోనే నిరక్షరాస్యులు, అమాయకులు, నిరుపేదలు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు వారిని ఢీకొన్నాడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, గ్రంథాలయ నిర్వహకుడు జీ రత్న చంద్ర మరియు గ్రంధాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ఆదేశాల మేరకు తక్షణమే పనులు ప్రారంభించిన మున్సిపల్ సిబ్బంది

● డ్రైనేజీ పూడిక తీత పనులు చేపట్టిన మున్సిపల్ సిబ్బంది





**నూజివీడు,జూలై 5 (వార్తాప్రభ) :** నూజివీడు మున్సిపాలిటీ ఎక్స్ అఫిషియో సభ్యులుగా గురువారం ప్రమాణం చేసిన అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్స్ లేవనెత్తిన ముఖ్యమైన సమస్యల్లో ఒక్కటైన మురిగి నీటి కాలువ పూడికల సమస్యను విన్న రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ,సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి తక్షణమే డ్రైనేజీ పూడిక తీత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో తక్షణమే స్పందించిన మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది శుక్రవారం పట్టణం లోని కొన్ని వార్డులలో పూడికల తీసివేత పనులు తక్షణమే చేపట్టడంతో స్థానిక ప్రజలు మంత్రివర్యులకు హర్షం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలను తెలిపారు. నగరంలో ఇకనుండి డ్రైనేజీ సమస్య తీరి దోమల బెడద లేకుండా పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన వాతావరణములో జీవిస్తామని నగర ప్రజలు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. పట్టణంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.



**గుడివాడ కోతి బొమ్మ సెంటర్ దాటాక ఛర్చి ఎదురుగా రైల్వే బ్రిడ్జి కోసం నిర్మిస్తున్న పిల్లర్ దగ్గర టెలిఫోన్ వైరులు కోసం రోడ్డు త్రవ్వి సరిగ్గా పూడవక పోవటం వలన రోడ్డు పెద్ద గుంట లా అయింది,దీని వలన వాహనదారులు. వాహనాలు గోతిలో ఇరుక్కు పోయి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.. అసలే రైల్వే బ్రిడ్జి పనులు వలన రైల్వే గేటు పడితే ట్రాఫిక్ కష్టం తో పాటు ఈ గొయ్యి వలన కూడా ట్రాఫిక్ లో వాహనాలు కదలటం లేదు, కావున అధికారులు పట్టించుకుని గొయ్యి సరి చేసి వాహనదారులను ప్రమాదం నుండి కాపాడవలసినది గా వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.**

-గుడివాడ,జూలై 5 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188